

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 228 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం, 18, జులై 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# అధికార.. అసమర్థత !



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

- అభివృద్ధిపై రాజకీయాలు
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు ఈసీ ఆమోదించింది
- ఒంటరి నిర్ణయాలకు పెద్దపీట వేస్తున్నారు
- డిపిఆర్ అభివృద్ధి నిధులకు సహకరిస్తాం ఎమ్మెల్యే నాయిని
- త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కేయూకి ఆహ్వానిస్తాం
- ఆగస్టులో పలు అభివృద్ధి పనులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన
- మేధావులారా పార్టీలకు అతీతంగా ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయండి
- ఇస్త్రారి అరాచకాలపై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యే నాయిని
- కేయూలో అరాచకశక్తులను పెంచి పోషిస్తున్నారు
- ఉద్యమస్ఫూర్తికి విరుద్ధంగా పావులు కదుపుతున్నది ఎవరు
- కేయూలో ఎమ్మెల్యే నాయిని విస్తృత పర్యటనపై ప్రత్యేక కథనం : డాక్టర్ బరిగెల శివ






కాకతీయ విశ్వవిద్యాలయం అభివృద్ధిపై రాజకీయాలకు తావివ్వొద్దని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వేర్వేరు సందర్భాల్లో పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు ఇప్పటికే ఈసీ ఆమోదం తెలిపినా, కొందరు అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి పనులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే హామీ ఇవ్వగా, విద్యార్థుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. కేయూ అభివృద్ధి రాజకీయాలకు అతీతంగా కొనసాగాలని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. 2

- హైదరాబాద్( జై భీమ్ డెస్క్)


## శంషాబాద్ భూముల వ్యవహారం రాజకీయ దుమారం

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రతిపక్షాల తీవ్ర విమర్శలు

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్‌గూడ గ్రామంలోని సర్వే నంబర్లు 28, 68లో ఉన్న సుమారు 650 ఎకరాల భూముల వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ భూములకు హైడ్రా, రెవెన్యూ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ చర్యలను ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా తప్పుబడుతున్నాయి. రైతులతో భూవివాదం కొనసాగుతున్న సమయంలో, కోర్టు స్టేటస్ కో ఉత్తర్వులు ఉన్నాయని పేర్కొంటూ ఫెన్సింగ్‌కు సిద్ధపడటం రైతుల హక్కులను ఉల్లంఘించడమేనని ఆరోపిస్తున్నాయి. అంతేకాకుండా, రైతులను ముందస్తుగా అదుపులోకి తీసుకునేందుకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారంటూ ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ప్రభుత్వ చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, రైతుల ఆందోళనలను అణచివేసే ప్రయత్నమని ఆరోపించాయి. అయితే, ప్రభుత్వం మాత్రం చట్టపరమైన నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నట్లు సమాచారం. ఈ అంశంపై ప్రభుత్వం, హైడ్రా అధికారులు, రైతు సంఘాల నుంచి పూర్తి అధికారిక వివరణ రావాల్సి ఉంది. శంషాబాద్ భూముల వివాదం రానున్న రోజుల్లో మరింత రాజకీయ వేడిని రగిలించే అవకాశం కనిపిస్తోంది.




To : DCsP, Serilingampally, Quthbullapur, Kukatpally, Crimes, W&CSW, Cyber Crime, EOW and CAR of Cyberabad.
Info : The DGP Telangana, Hyderabad. The Commissioner of Police, Future City.
From : Commissioner of Police, Cyberabad.

No.40/SB-L&O/CYB/2026 Date: 17.07.2026

Refer: R.C No.643/L&O-I/2026 dated 17.07.2026 of DGP Telangana, regarding force deployment in view of demolition and fencing works in 650 acres of Government land situated in Sy.Nos.28 & 68 of Bahadurguda Village, Shamshabad Mandal by revenue and HYDRAA officials on 18.07.2026 (.) In this regard, the following officers and vehicles are detailed for Bandobusth Duties (.)

| Sl. No. | Zone/Wing | SIs |
|---|---|---|
| 1 | Serilingampally Zone | 2 |
| 2 | Quthbullapur Zone | 2 |
| 3 | Kukatpally zone | 2 |
| 4 | EOW | 1 |
| 5 | Crimes | 1 |
| 6 | W&CSW | 1 |
| 7 | Cyber Crime | 1 |
| | Total | 10 |

- DCP CAR is instructed to depute five (02) Women platoons, five (05) pick-up vehicles, and one (01) Gasline vehicle (.)
- All the above drafted officers and vehicles should be directed to report before ACP Chevella/SHO Shamshabad Rural Police Station at SV Reddy Garden & Function Hall, NH-44, Pedda Shapur, Shamshabad by 4 am on 18.07.2026 without fail (.)


Please send nominal roll of the deployed force in the prescribed format (excel format only) to email: locellcyb@gmail.com immediately (.) MMU (.)

| Sl.No | Name | Rank & G.No | Place of working | Phone number |
|---|---|---|---|---|

for Commissioner of Police, Cyberabad.

## సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్షపై

ఆందోళన ప్రాణాలను కాపాడుకుంటూ పోరాటం కొనసాగించాలని విజ్ఞప్తి






2

## పురుగులతో కలిసి అన్నం తింటున్నాం సార్!

- కల్లెడ గ్రామస్థుల కన్నీళ్లు... సొసైటీ గోదాం ఖాళీ చేయించండి
- ఎరువుల గోదాంలో మక్కలు అధికారులు కన్ను తెరిచేది ఎప్పుడు
- గోదాంలో మక్కల వల్ల అనారోగ్యాల భయం... కలెక్టర్ స్పందించాలి

4



## దేవాదాయ శాఖలో చారిత్రాత్మక నియామకాలు

191 మంది మతపరమైన ఉద్యోగులకు నియామక ఉత్తర్వులు
దేవాలయ సేవ ఉపాధి కాదు..
భగవంతుని సేవ చేసే పవిత్ర బాధ్యత: మంత్రి కొండా సురేఖ

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

## సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్షపై

**ఆందోళన ప్రాణాలను కాపాడుకుంటూ పోరాటం కొనసాగించాలని విజ్ఞప్తి**

**ఢిల్లీ (జై భీమ్ న్యూస్)**

దేశంలో న్యాయం, ప్రజా ప్రయోజనాల కోసం ప్రముఖ విద్యావేత్త, పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్షపై అనేక మంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన తన ప్రాణాలను పణంగా పెట్టకుండా, నిరాహార దీక్షను విరమించి ప్రజాస్వామ్యబద్ధంగా తన పోరాటాన్ని కొనసాగించాలని కోరుతున్నారు. సోనమ్ వాంగ్‌చుక్ జీవితం నుంచి ప్రేరణ పొందినట్లు విస్తృతంగా చెప్పబడే త్రీ ఇడియట్స్ చిత్రంలో నటించిన సినీ ప్రముఖులు కూడా ఈ అంశంపై స్పందించాలని కొందరు అభిప్రాయపడుతున్నారు. సమాజానికి స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు, ఆయనకు నైతిక మద్దతు ఇవ్వడం అవసరమని వారు భావిస్తున్నారు. ఇటీవలి కాలంలో దేశంలో అనేక ప్రజా సమస్యలు, విద్యా వ్యవస్థకు సంబంధించిన ప్రశ్నలు, మౌలిక వసతుల సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, నిరుద్యోగం వంటి అంశాలపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోందని సామాజిక వర్గాలు పేర్కొంటున్నాయి. అలాంటి పరిస్థితుల్లో నిరాహార దీక్షల కంటే ప్రజలను చైతన్యపరుస్తూ, ప్రశ్నిస్తూ, రాజ్యాంగబద్ధమైన మార్గాల్లో ఉద్యమాన్ని కొనసాగించడం మరింత ప్రభావవంతంగా ఉంటుందని వారు సూచిస్తున్నారు. ప్రాణం కంటే విలువైనది ఏదీ లేదని, సమాజం కోసం పోరాడే నాయకులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజల మధ్య ఉంటేనే ఉద్యమానికి మరింత బలం చేకూరుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను వ్యక్తపరచడం ప్రతి పౌరుడి హక్కు. అయితే ప్రాణాలకు ముప్పు కలిగించే నిరసనల కంటే, శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాన్ని కొనసాగించడం సమాజానికి మరింత ఉపయోగకరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఆసిఫాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో హత్య

**వృద్ధుడిని నరికి చంపిన దుండగులు**

**కొమురంభీం ఆసిఫాబాద్,జులై17(జై భీమ్ న్యూస్):**

జిల్లాలో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. ఆసిఫాబాద్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో ఒక వృద్ధుడిని గుర్తుతెలియని దుండగులు అత్యంత దారుణంగా హత్య చేశారు. నిందితులు వృద్ధుడి తలను, మొండాన్ని వేరు చేసి పడేయడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. ఈ ఘటనతో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. హత్యకు గల కారణాలు, నిందితుల వివరాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. పాత కక్షలా లేక మరేదైనా వివాదమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనా స్థలంలో ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, మృతుడు ఎవరు అనే విషయాన్ని గుర్తించేందుకు ప్రయత్నిస్తూ విచారణను వేగవంతం చేశారు.

## కోనసీమ జిల్లాలో మంత్రి నిమ్మల పర్యటన

**సాగునీటి వ్యవస్థపై బైక్‌పై ప్రయాణిస్తూ పర్యవేక్షణ**

**అంబేద్కర్ కోనసీమ,జులై17(జై భీమ్ న్యూస్):**

జిల్లాలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగునీటి నిర్వహణను పర్యవేక్షించేందుకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు బైక్‌పై ప్రయాణించారు. ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి కొత్తపేట, పి.గన్నవరం, అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లోని గోదావరి సెంట్రల్ డెల్టా కాలువల వెంబడి ఆయన పర్యటన సాగింది. ఈ సందర్భంగా లాకుల నీటిమట్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొత్తపేట నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి నల్ల లాకులను తనిఖీ చేశారు. 70 ఏళ్ల చరిత్రలో జులై నెలలో గోదావరి నదికి ఇంత తక్కువ ఇన్‌ఫ్లో రావడం ఇదే మొదటిసారని ఈ సందర్భంగా మంత్రి నిమ్మల పేర్కొన్నారు. 70 శాతం కాలువలు, 30 శాతం వర్షాలపై ఆధారపడి డిజైన్ చేసిన డెల్టాలో ప్రస్తుత పరిస్థితుల వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ముఖ్యంగా కాకినాడ రూరల్, అమలాపురం, ముమ్మిడివరం శివారు ప్రాంతాల్లో ఉన్న నీటి ఎద్దడిని అధిగమించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. సూపర్ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి దుర్వినియోగాన్ని అరికట్టి, ప్రతి చుక్కనూ పొదుపు చేసేలా అధికారులు, రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. పైస్థాయి నుంచి కింది స్థాయి వరకూ ఇరిగేషన్ అధికారులు నిరంతరం కాలువలను పర్యవేక్షిస్తూ.. రెవెన్యూ, నీటి సంఘాల సమన్వయంతో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. నీటి నిర్వహణను విజయవంతం చేయడం ద్వారా ఎల్‌నినో సవాలును అధిగమించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు.

## ఖిలా వరంగల్ బొల్లికుంట చౌరస్తాలో ఉద్రిక్తత

**రాత్రికి రాత్రే శివాజీ విగ్రహం ఏర్పాటు**

**ఆందోళనకు దిగిన దళిత సంఘాలు**

**వరంగల్,జులై17(జై భీమ్ న్యూస్):**

ఖిలావరంగల్ మండలం బొల్లికుంటలో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతోంది. బొల్లికుంట చౌరస్తాలో అర్ధరాత్రి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితే గతంలో ఈ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా.. రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించారు. అదే స్థలంలో మరోసారి అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని దళితులు కొంతకాలంగా ఆందోళన చేస్తున్నారు. తాజాగా బొల్లికుంట జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహం ఉన్న చోట శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. బీజేపీ అనుబంధ సంఘాలు రాత్రికి రాత్రే ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వివాదానికి దారి తీసింది. దీనిపై దళిత సంఘాలు ఆందోళనకు దిగాయి. విషయం తెలిసిన వెంటనే బొల్లికుంటలో పోలీసులు భారీగా మోహరించారు. శివాజీ విగ్రహం ఏర్పాటు వివాదాస్పదంగా మారడంతో అధికారులు స్పందించారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య క్రేన్ సహాయంతో విగ్రహాన్ని తొలగించి గుంటూరుపల్లి మీదుగా తరలించారు. దీనిపై బీజేపీ అనుబంధ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. శివాజీ విగ్రహం తొలగించడాన్ని వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్ తీవ్రంగా ఖండించారు. వెంటనే విగ్రహం వద్దకు వచ్చిన రవిని పోలీసులు అరెస్ట్ చేసి.. అక్కడి నుంచి తీసుకెళ్లారు. శివాజీ విగ్రహం ఏర్పాటు, ఆపై తొలగింపు నేపథ్యంలో బొల్లికుంటలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.

# అధికార అసమర్థత




**అభివృద్ధిపై రాజకీయాలు**
**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు ఈసీ ఆమోదించింది**
**ఒంటరి నిర్ణయాలకు పెద్దపీట వేస్తున్నారు**
**డిపిఆర్ అభివృద్ధి నిధులకు సహకరిస్తాం ఎమ్మెల్యే నాయిని**
**త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కేయూకి ఆహ్వానిస్తాం**
**ఆగస్టులో పలు అభివృద్ధి పనులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన**
**మేధావులారా పార్టీలకు అతీతంగా ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయండి**
**ఇస్తారి అరాచకాలపై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యే నాయిని**
**కేయూలో అరాచకశక్తులను పెంచి పోషిస్తున్నారు**
**ఉద్యమస్ఫూర్తికి విరుద్ధంగా పావులు కదుపుతున్నది ఎవరు**
**కేయూలో ఎమ్మెల్యే నాయిని విస్తృత పర్యటనపై ప్రత్యేక కథనం : డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్( జై భీమ్ డెస్క్)**

కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధిపై రాజకీయాల పర్వం కొనసాగుతుందని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా దుయ్యపడ్డారు.విశ్వవిద్యాలయ అభివృద్ధిని అడ్డుకోవడంపై క్రమం తప్పకుండా జరుగుతున్న రాజకీయాలను నియంత్రించాలని అధికారులకు సూచించారు.అభివృద్ధి జరుగుతున్న ప్రతిచోట పెద్ద ఎత్తున రాజకీయాలు జరిగించబడుతూ ఒకరిద్దరు అరాచక శక్తులు విద్యార్థి సంఘాలను చేతిలో పెట్టుకొని అధికారులను మభ్యపెడుతూ అభివృద్ధిపై దాడి చేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఒకటి రెండు విద్యార్థి సంఘాల పేర్లు చెబుతూ ఉన్నతాధికారులు అభివృద్ధిపై అడ్డుపడుతున్నట్లు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా అధికారుల వైఫల్యాలు ఎండగట్టబడాలన్నారు.కాకతీయవిశ్వవిద్యాలయంలో ఒంటరి నిర్ణయాలను అమలుపరచుకుంటూ స్వార్థ ప్రయోజనాలను అభివృద్ధి చేసుకుంటున్నారని తీవ్రంగా హెచ్చరించారు.విద్యార్థుల పక్షాన నిలబడాల్సిన విశ్వవిద్యాల అధికారులు ఒకరిద్దరు అరాచక శక్తుల ఆగడాలను అమలుపరుస్తున్నట్లు కొంతకాలంగా విద్యార్థి సంఘాలు తీవ్రమైన నిరాశలో ఉన్నారని వాళ్లంతా పదుల సంఖ్యలో వీసీ రిజిస్ట్రార్ ను సంప్రదిస్తూ ఇస్తారి అనే వ్యక్తిపై కఠినమైన చర్యలు తీసుకోవాలంటూ పదుల సంఖ్యలో వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ వాటన్నిటిని తోసిపుచ్చుతూ అధికారులు ఇస్తారిని కాపాడుతున్నట్లు విద్యార్థులు తీవ్రమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

**ఎమ్మెల్యే నాయిని పత్రిక సమావేశం..**

శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని విశ్వవిద్యాలయ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కాకతీయ విశ్వవిద్యాలయ అతిథి గృహంలో పత్రిక సమావేశం నిర్వహించి పలు అంశాలను పత్రిక సమక్షంగా పంచుకున్నారు.ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయం ఉన్నతమైన మేధావులకు నిలయంగా ఉండేదని రానురాను ఉద్యమ విలువలతో పాటు మేధావి విలువలు రాజకీయాలకు బానిసలు అవుతున్నట్లుగా కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వంలో 10 సంవత్సరాల కాలంలో రెగ్యులర్ వీసీలను గాని రెగ్యులర్ పాలకమండలి సభ్యులను గాని పెద్దగా నియమించింది లేదని 10 సంవత్సరాల కాలంలో ఇద్దరు వీసీలను ఒక పాలకమండలి సమూహాన్ని మాత్రమే ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాకతీయ విశ్వవిద్యాలయం ఉద్యమ కేంద్ర బిందువుగా రాష్ట్రంలోనే కాకుండా జాతీయస్థాయిలో మంచి గుర్తింపును సాధించినప్పటికీ రానురాను కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థి మేధావులు రాజకీయాలకు,రాజకీయ నాయకులకు సన్నిహితులుగా మారిపోయి రాజకీయ నాయకులకు దగ్గరగా మెదులుతూ కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధిని అడ్డుపడే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రతిపక్షాల ఆలోచనలను ప్రతిపక్షాల కార్యాచరణలను ఒకరిద్దరు అధ్యాపకులు విద్యార్థి సంఘాలతో అమలుపరచుకుంటూ పోతూ కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి అడ్డుపడే విధంగా కార్యాచరణను కొనసాగిస్తూ అభివృద్ధి వ్యతిరేక రాజకీయాలు చేస్తున్నారని వాటికి సంబంధించిన పూర్తి సమాచారం తమ వద్ద ఉందని పేర్కొన్నారు.రానున్న ఆగస్టు మాసంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగనుందని అట్టి శంకుస్థాపన కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మొదలుకొని నూతన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భద్రకాళి మోడల్ లాంటి ప్రధాన కార్యక్రమాలకు అభివృద్ధి శంకుస్థాపనలు జరగాల్సి ఉందని తెలిపారు.అదే సందర్భంలో కాకతీయ విశ్వవిద్యాలయం కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన మొదట్లోనే నూతన వీసీని నూతన పాలక మండలి సభ్యులను నియమించి విశ్వవిద్యాలయ అభివృద్ధికి సహకారంగా నిలిచిందని ప్రత్యేకించి పేర్కొన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయ అధికారులు అన్ని విభాగాలకు సంబంధించిన డిపిఆర్(డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్)సిద్ధం చేసి ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని డిపిఆర్ అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చడానికి తమ వంతుగా పూర్తి బాధ్యతను వహిస్తానని హామీ ఇచ్చారు.కాకతీయ విశ్వవిద్యాలయంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ 200 కోట్లతో నిర్మాణం జరగాల్సి ఉండనని ఒకటి రెండు విద్యార్థి సంఘాలు అడ్డుపడుతున్నట్లు కాకతీయ విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి తప్పుడు సమాచారం ఇచ్చి పాఠశాల నిర్మాణానికి అడ్డుపడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇప్పటివరకు కాకతీయ విశ్వవిద్యాలయ భూములను ఫిల్టర్ బెడ్, రా వాటర్ పంప్, కాకతీయ కెనాల్, రేడియో స్టేషన్, ఎలక్ట్రిసిటీ ఆఫీస్, బ్యాంక్, మున్సిపల్ పార్క్, కుడా డెవలప్మెంట్ ఫారెస్ట్, పోలీస్ స్టేషన్ సిఆర్పిఎఫ్ క్యాంప్,యూనివర్సిటీకి చుట్టుపక్కల ఇరువైపులా రోడ్ల నిర్మాణం ఈ విధంగా చెప్పుకుంటూ పోతే ఇప్పటివరకు సుమారుగా 120 ఎకరాల వరకు వివిధ ప్రభుత్వ శాఖలకు విశ్వవిద్యాలయ భూమిని కేటాయించగా లేనిది నియోజకవర్గ పరిధిలోని పేద పిల్లలకు కులాలకు అతీతంగా మతాలకు అతీతంగా జాతులకు అతీతంగా సుమారుగా 2,500 మంది విద్యార్థులకు అత్యున్నత పరికరాలతో కార్పొరేట్ సంస్థలకు దీటుగా విద్యను అందించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థల సేకరణను పాలకమండలి సమావేశ నిర్ణయాన్ని ఆమోదం తెలిపాక తీరా శంకుస్థాపన జరగాల్సిన సమయంలో రెండు విద్యార్థి సంఘాల పేర్లు ఉచ్చరిస్తూ అభివృద్ధికి అడ్డుపడడం వింతగా అనిపించిందని ఒకింత బాధగా కూడా అనిపించినట్లు గుర్తు చేశారు.మేధావులు అభివృద్ధిని కోరుకుంటారు కానీ విద్యార్థి ఉద్యమకారులు రాజకీయాలు చేయకూడదని తెలిపారు. అధ్యాపకుల ఆలోచనలు రాజకీయ నాయకుల కార్యాచరణలకు అనుకూలంగా విద్యార్థి నాయకులను పావులుగా వాడుకుంటూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వ్యవస్థాపనకు అడ్డుపడడం సరైనది కాదన్నారు.ఒకటి రెండు విద్యార్థి సంఘాలు పోరాటాలు చేస్తున్నాయని సాకుగా చూపిస్తూ ఈసీ నిర్ణయాన్ని తోసిపుచ్చడం విశ్వవిద్యాలయ చరిత్రలో మొట్టమొదటిసారిగా చూస్తున్నామని గుర్తు చేశారు.కేయూ అధికారులు వీసీ రిజిస్ట్రార్ నివేదించిన లేఖకు అనుకూలంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా ఉన్నత విద్యా మండలి సంస్థ ద్వారా 32 మందికి పిహెచ్డి సీట్లు సూపర్ న్యూమరరి కోటాలో కేటాయించాలని రెండుసార్లు ఆదేశించగా డీన్స్ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో స్వయంగా వీసీ, రిజిస్ట్రార్, డీన్స్, ప్రిన్సిపల్స్, ప్రభుత్వం ఆదేశించిన విధంగా 32 మందికి సీట్ల కేటాయింపుకు ఆమోదించి ఇంచుమించు రెండు సంవత్సరాలు గడుస్తుండగా వందలసార్లు విద్యార్థులను ఎందుకు ఇబ్బందులకు గురి చేశారని స్వయంగా రిజిస్ట్రార్ ను అడగడంతో కంగుతిన్న అధికారులు త్వరలో సీట్లు కేటాయిస్తామని ఎమ్మెల్యే సాక్షిగా పత్రికా సమావేశం సాక్షిగా హామీ ఇవ్వడం ద్వారా కేయూ అధికారులు అట్టి సమస్యను రెండు సంవత్సరాల కాలం పాటు పొడిగించడానికి అడ్డుపడ్డ వ్యక్తులు, అడ్డుపడుతున్న అరాచక శక్తుల పేర్లను మాత్రం బయట పెట్టకపోవడం ఒకింత ఆశ్చర్యంగా ఉందని విద్యార్థుల పక్షాన ఎమ్మెల్యే నాయిని అధికారులను సూటిగా ప్రశ్నించారు.తక్షణమే విద్యార్థుల సమస్యల పట్ల త్వరితగతిన పరిష్కార మార్గాలను ఏర్పాటు చేయాలని విద్యార్థులను ఏ కోషాణ ఇబ్బందులకు గాని మానసిక వేదనలకు గాని గురి చేయకూడదని అల్లర్లకు గొడవలకు దారి తీసే విధంగా సమస్యల పరిష్కారాన్ని తీవ్రంగా జాప్యం చేస్తూ కాలయాపన చేయకూడదని ఈ సందర్భంగా పత్రిక సమావేశం సాక్షిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య రామ్ చంద్రంకు కు గుర్తు చేశారు. ఇకపై కాకతీయ విశ్వవిద్యాలయంలో జరగబోయే ప్రతి అభివృద్ధి విషయంలో,ప్రతి సమస్య పరిష్కార విషయంలో నేనే స్వయంగా స్పందిస్తానని విశ్వవిద్యాలయ అభివృద్ధికి అడ్డంకులను తొలగిస్తూ అన్ని విధాల కాకతీయ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి జరిగేలా దోహదపడగలనని హామీ ఇచ్చారు.

**ఇస్తారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన నాయిని..**

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఇస్తారి అనే వ్యక్తి కొంతకాలంగా మహిళలపై అసభ్యకరంగా మాట్లాడుతున్నాడని వాట్సప్ గ్రూపులలో మహిళల పట్ల అసభ్యకరమైన పదజాలాలతో కామెంట్స్ పెడుతున్నాడని స్పాట్ వాయిస్ వార్తలు రాస్తూ పలు విధాల నెంబర్లతో గ్రూపులలో పోస్టు చేయడంతో పాటు స్వతహాగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై భూకబ్జాలతో కూడిన అభియోగాలను,ఆరోపణలు చేస్తూ వార్తల రూపంలో వీడియోల రూపంలో రాయించి అతడు వ్యక్తిగతంగా సిద్ధపాటు చేసుకున్న తెలంగాణ యూనివర్సిటీల పరిరక్షణ గ్రూపులో షేర్ చేస్తూ ఎమ్మెల్యే ప్రతిష్టకు బంగం వాటిల్లెల చేస్తున్న ప్రయత్నాన్ని ఆధారాలతో సహా పత్రిక సమావేశంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే పత్రిక సమావేశంలో పక్కన కూర్చున్న రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రంకు ఆధారాలు చూపిస్తూ తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా తక్షణమే ఇస్తారిపై విద్యార్థులు సమర్పించిన వినతి పత్రాల ఆధారంగా ఇస్తారిపై వేయబడిన హాస్టల్స్ అవినీతికి సంబంధించిన కమిటీ నివేదిక ప్రకారం పూర్తిస్థాయి ఆధారాలతో తక్షణమే ప్రభుత్వానికి నివేదిస్తూ చర్యలు తీసుకునేలా చేయాలని లేదంటే నేనే స్వయంగా సీఎంకు లేఖ ద్వారా తెలియజేయాల్సి వస్తుందంటూ గుర్తు చేశారు.తక్షణమే అధికారులు స్పందించి త్వరితగతిన చర్యలు చేపట్టకపోతే స్వయంగా నేనే వచ్చి వీసీ చాంబర్లో కూర్చొని చర్యలకు ఆదేశించాల్సి వస్తుందంటూ ఘాటుగా స్పందించారు.హాస్టల్స్ లో పలువిదాల గొడవలు సృష్టిస్తూ మత ప్రచారాలు ఆర్ఎస్ఎస్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పలు విద్యార్థి సంఘాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఇకపై ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తానని విద్యార్థి సంఘాలు కలత చెందాల్సిన పని లేదంటూ ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది.విద్యార్థులకు న్యాయపరమైన సమస్యల పరిష్కారంలో ఎలాంటి సమస్యనైనా తన దృష్టికి తీసుకురావచ్చునని పత్రిక ముఖంగా తెలియజేశారు.

**సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలి..**

కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించబోతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కొరకు కాకతీయ విశ్వవిద్యాలయ పాలకమండలి సమావేశం తీసుకున్న నిర్ణయ ఆమోదం పట్ల పాఠశాల నిర్మాణానికి ఏకగ్రీవ తీర్మానం జరిగినప్పటికీ ఒకరిద్దరు పనిగట్టుకుని వీసీ కార్యాలయం చుట్టూ తిరుగుతూ పాఠశాల నిర్మాణాన్ని సందిగ్ధంలో పడవేసి పాలకమండలి సమావేశ ఆమోదర నిర్ణయానికి విరుద్ధంగా వేరే ప్రాంతానికి మార్చడం పట్ల డాక్టర్ బరిగెల శివ తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి హోదాలో స్పందించి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పేద విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని క్షేత్రస్థాయి లాభాన్ని పరిగణలోనికి తీసుకొని అవసరమైతే వీసీతో పశ్చిమ ఎమ్మెల్యేతో, ప్రత్యేక సమావేశం నిర్వహించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను కేయూకు మార్చబడే విధంగా సహాయపడాలని పేద విద్యార్థుల తరఫున విద్యాశాఖ మంత్రిని కోరారు.రాజకీయాలకు అతీతంగా కాకతీయ విశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే 200 కోట్లతో నిర్మించబోయే సుందరమైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల విద్య వనం కేయూకి మార్చి విశ్వవిద్యాలయ అభివృద్ధిని పశ్చిమ నియోజకవర్గ పేద విద్యార్థుల జీవితాలను మెరుగుపరచాలని మరొకసారి కోరారు.పాఠశాల నిర్మాణంలో రాజకీయాలకు పాల్పడుతున్న అధ్యాపకుల పట్ల అవసరమైతే పోలీస్ అధికారులచే కఠినమైన చర్యలు చేపట్టాలని పాఠశాల నిర్మాణంలో ఏమాత్రం రాజకీయాలకు తావివ్వకుండా పూర్తి స్థాయిలో అభివృద్ధి జరిగే విధంగా ఒక్క మాటతో సీఎం సహాయం చేయగలరనే నమ్మకాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ప్రజల ఆశయాలను దృష్టిలో పెట్టుకొని పాఠశాల నిర్మాణాన్ని కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్మించుకోవడానికి సహాయపడగలరని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నామన్నారు.

## ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదం

**ఇద్దరు వ్యక్తుల దుర్మరణం**

హైదరాబాద్,జులై17(జై భీమ్ న్యూస్): హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున ఓఆర్ఆర్‌పై జరిగిన ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. రోడ్డుపక్కన నిలిపి ఉన్న ట్రాలీ ఆటోను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. మృతులు రాములు (60), రషీద్ (40)గా గుర్తించారు. సమాచారం అందిన వెంటనే కీసర పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతులిద్దరూ మెదక్ జిల్లా వాసులుగా తెలుస్తోంది. ట్రాలీ ఆటోను ఢీకొట్టిన అనంతరం గుర్తుతెలియని వాహన డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇద్దరి మృతి సమాచారాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఏడు సంవత్సరాలుగా వికలాంగుల పెన్షన్ కోసం నిరీక్షణ


Government of Telangana

CERTIFICATE FOR PERSON WITH DISABILITY

(Issued under the authority vide G.O.Ms.No.31, WD CW & DW Dept.Dated 01.12.2009)

Medical Board: Mahatma Gandhi Memorial Hospital, Hanumakonda

ID No.of Person with Disability: 30060181901240001

Date of Issue: 25/11/2024

- This is certified that Shri PITTALA SATHISH, S/o PITTALA BIXAPATHI, Male, age 28 years, resident of H.No.# 369, Nandanam Habitation, Nandanam Village, Inavole Mandal, Hanumakonda District, is suffering from Temporary disability of the following category:- Physical(Locomotor/Orthopaedic) Disability. The disability is in relation to his : All 4 Limbs. Sub-type of disability :Cerebro-Vascular Accidents. All Four Limbs.
- Re-assessment of this case is recommended after a period of 5 years.
- Percentage of disability in his case is 75% [Seventy Five percent].
- Identification Marks of Person with Disability:-
  a)A MOLE ON LEFT HAND.
  b)A MOLE ON A FACE.

Signature/Thumb impression of Person with Disability

Signature Dr. A.Manasa Designation: Asst. Professor of Neurology Regn.No : 71233

Signature Dr. K.Murali Designation: Dy. Civil Surgeon RMO Regn.No : 38639

Signature Dr. Chilaka Murali Designation: Superintendent Regn.No : 44865

Note: This is not valid for Medico-Legal cases.



## అధికారుల స్పందన కోసం ఎదురు చూస్తున్న పి. సతీష్

**ఐనవోలు(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా 75 శాతం శారీరక వికలాంగుడైన పి. సతీష్ తనకు అర్హత ఉన్నప్పటికీ గత ఏడు సంవత్సరాలుగా వికలాంగుల పెన్షన్ మంజూరు కాకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌కు వినతిపత్రం సమర్పిస్తూ వెంటనే న్యాయం చేయాలని కోరారు. పి. సతీష్ తెలిపిన వివరాల ప్రకారం, వికలాంగుల పెన్షన్ కోసం ఏడు సంవత్సరాలుగా నిరంతరం ప్రయత్నిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి ఫలితం లభించలేదన్నారు. ఈ విషయమై పలుమార్లు గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాలు సమర్పించడంతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడా తన సమస్యను వివరించినట్లు తెలిపారు. అర్హత కలిగిన ఇతర లబ్ధిదారులకు వికలాంగుల పెన్షన్లు మంజూరు చేస్తున్నప్పటికీ, తన దరఖాస్తు మాత్రం ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తన దరఖాస్తును వెంటనే పరిశీలించి, అర్హత మేరకు వికలాంగుల పెన్షన్‌ను తక్షణమే మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆయన విజ్ఞప్తి చేశారు. మానవతా దృక్పథంతో స్పందించి, ఆలస్యం చేయకుండా న్యాయం చేయాలని కోరారు. అధికారులు స్పందించి అర్హతను పరిశీలించి, సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపాలని స్థానికులు కూడా కోరుతున్నారు.

# పిల్లల వృషణాలను నిర్లక్ష్యం చేయవద్దు

### సకాలంలో చికిత్స అత్యవసరం

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**



అబ్బాయిలలో వృషణాలు కిందికి దిగకపోవడం (క్రిప్టోర్కిడిజం) అనే సమస్యను నిర్లక్ష్యం చేయకూడదు. దీనిని సకాలంలో గుర్తించి చికిత్స చేయకపోతే, భవిష్యత్తులో సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గడం, వృషణాల అభివృద్ధిలో సమస్యలు, వృషణ క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరగడం వంటి సమస్యలకు దారితీస్తుందని బెంగళూరు నగరంలోని వైట్‌ఫీల్డ్ మెడికవర్ మహిళా మరియు పిల్లల హాస్పిటల్‌లో పీడియాట్రిక్ సర్జరీ స్పెషలిస్ట్ అయిన డాక్టర్ జి. హారిక రెడ్డి తెలిపారు. అవరోహణ వృషణం అనేది, పుట్టుకకు ముందు లేదా పుట్టిన కొద్ది రోజుల లోపల ఒకటి లేదా రెండు వృషణాలు వృషణకోశంలోకి దిగని ఒక పరిస్థితి. కొంతమంది పిల్లలలో, ఇది మొదటి కొన్ని నెలల్లో వాటంతట అవే తగ్గిపోవచ్చు. అయితే, ఆరు నెలల వయస్సు దాటిన తర్వాత కూడా వృషణాలు కిందికి దిగకపోతే, వెంటనే పీడియాట్రిక్ సర్జన్‌తో పరీక్ష చేయించాలని ఆమె అన్నారు. డాక్టర్ హారిక రెడ్డి తెలిపిన ప్రకారం, పిల్లలకు చేసే ప్రతి సాధారణ ఆరోగ్య పరీక్షలో రెండు వృషణాలు సరైన స్థానంలో ఉన్నాయో లేదో తనిఖీ చేయడం చాలా అవసరం. ఆరు నెలల తర్వాత కూడా వృషణం కిందికి దిగకపోతే, ఇంతకుముందు కిందికి దిగిన వృషణం మళ్లీ పైకి వస్తే, లేదా రెండు వృషణాలు చేతితో తాకితే తెలియకపోతే, వెంటనే నిపుణుడిని సంప్రదించాలని ఆమె సలహా ఇచ్చారు. నిపుణుడిని సంప్రదించడానికి ముందు, బిడ్డ పెద్దయ్యే వరకు వేచి ఉండటం, లక్షణాలు కనిపించే వరకు చికిత్సను వాయిదా వేయడం, లేదా అనవసరమైన అల్ట్రాసౌండ్ పరీక్షలు చేయించుకోవడం వంటివి చేయనవసరం లేదు. చాలా సందర్భాలలో, సరైన చికిత్సను నిర్ణయించడానికి పీడియాట్రిక్ సర్జన్ చేసే వైద్య పరీక్ష సరిపోతుందని ఆమె అన్నారు. ఈ సమస్యకు, 6 నుండి 12 నెలలలోపు, గరిష్టంగా 18 నెలలలోపు 'ఆర్కియోపెక్సీ' శస్త్రచికిత్స చేయించుకోవడం ఉత్తమం. ఇది వృషణం యొక్క సాధారణ అభివృద్ధికి సహాయపడుతుంది, భవిష్యత్ పునరుత్పత్తి సామర్థ్యాన్ని కాపాడుతుంది మరియు ఇతర ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది అని డాక్టర్ హారిక రెడ్డి అన్నారు. "పుట్టినప్పుడు చేసే పరీక్ష సరిపోదు. బిడ్డ అభివృద్ధిలోని ప్రతి దశలోనూ వృషణాల పరిస్థితిని తనిఖీ చేయాలి. వృషణం తాత్కాలికంగా పైకి వచ్చిందా లేదా నిజంగా కిందికి దిగలేదా అనే దానిపై ఏమాత్రం సందేహం ఉన్నా, ఆలస్యం చేయకుండా పీడియాట్రిక్ సర్జన్‌ను సంప్రదించాలి," అని డాక్టర్ హారిక రెడ్డి అన్నారు. వ్యాధిని ముందుగా గుర్తించి, సకాలంలో చికిత్స అందించడం ద్వారా వారి పిల్లలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించవచ్చని పేర్కొంటూ, తమ పిల్లలను క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాలని మెడికవర్ ఆసుపత్రి పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసింది.

# మునిపల్లె పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభం






**హసన్‌పర్తి, 17 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

మండలంలోని దేవన్నపేట్ కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీయూపీఎస్ మునిపల్లె పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్య (ప్రీ - ప్రైమరీ) కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ఏ. శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నారులకు నాణ్యమైన పునాది విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆటలు, పాటలు, కథలు, వివిధ కార్యకలాపాల ద్వారా చిన్నారుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించి వారి సమగ్ర వికాసానికి కృషి చేయాలని సూచించారు. పూర్వ ప్రాథమిక విద్యను పటిష్టంగా అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్యా సౌకర్యాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. ప్రభాకర్, ఉపాధ్యాయులు విష్ణుప్రియ, నాగపాప, కవిత, సుజిత, ఏఏపీసీ చైర్మన్, అంగన్‌వాడీ టీచర్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నందనం గ్రామ గౌడ సంఘానికి నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**ఐనవోలు(జై భీమ్ న్యూస్)**

హన్మకొండ జిల్లా, ఐనవోలు మండలం, నందనం గ్రామం నందనం గ్రామ గౌడ సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఈరోజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియను కేజీకేఎస్ రాష్ట్ర నాయకులు బుర్ర సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన కమిటీలో అధ్యక్షుడిగా బుర్ర కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా బుర్ర సునీల్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బండి సంతోష్, కోశాధికారిగా బుర్ర యకంబరం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా డైరెక్టర్లుగా న్యాలం సంపత్, దోనికేన కుమారస్వామి, మెరుగు సుధాకర్, బుర్ర రమేష్, రంగు సంతోష్ ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా బండపెల్లి సమ్మయ్య, దోనికేన యాదగిరి, తల్లపెల్లి ఆంజయ్యలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, గౌడ సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ సభ్యుల సంక్షేమం, సామాజిక అభివృద్ధి, యువత ప్రోత్సాహం కోసం అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు నూతన కార్యవర్గానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో నందనం గ్రామ గౌడ సంఘం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

# లైవ్ లొకేషన్‌తో భర్త హత్యకు స్కెచ్..!

### ప్రియుడితో కలిసి కట్టుకున్న భర్తను కిరాతకంగా హత్య చేసిన భార్య

**ఆంధ్రప్రదేశ్(జై భీమ్ న్యూస్)**



చిత్తూరు జిల్లా: ప్రేమ వ్యామోహంలో పడి కట్టుకున్న భర్తనే ప్రియుడితో కలిసి అత్యంత దారుణంగా హత్య చేయించిన ఘటన చిత్తూరు జిల్లాలో సంచలనం సృష్టించింది. ఈ కేసులో భార్య హాసిని (19), ఆమె ప్రియుడు యుగంధర్ (20)తో పాటు మరో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.(పోలీసుల వివరాల ప్రకారం, తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లా సూళగిరికి చెందిన రమేష్ (23), హాసినికి రెండేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమార్తె ఉంది. అయితే వివాహానికి ముందే హాసిని తన చిన్ననాటి స్నేహితుడు యుగంధర్‌తో సంబంధం కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అమావాస్య సందర్భంగా మల్లప్ప కొండపై ఉన్న శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయానికి వెళ్దామని భర్తను నమ్మించిన హాసిని, ప్రయాణం మొత్తం తన లైవ్ లొకేషన్‌ను ప్రియుడికి పంపుతూ భర్త కదలికలను తెలియజేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారం మూడో హెయిర్‌పిన్ బెండ్ వద్ద హ్యాండ్‌బ్యాగ్ కిందపడిందని చెప్పి బైక్‌ను ఆపించింది. అదే సమయంలో అక్కడికి చేరుకున్న యుగంధర్, అతని సహచరులు రమేష్‌ను అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి వేటకొడవళ్లతో దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. భర్త, భార్య, చిన్నారి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఆలయ మార్గంలోని సీసీటీవీ ఫుటేజీలు, మొబైల్ కాల్ డేటా, లైవ్ లొకేషన్ వివరాలను పరిశీలించి కీలక ఆధారాలు సేకరించారు. రమేష్‌తో వెళ్లిన హాసిని తిరుగు ప్రయాణంలో వేరే వ్యక్తులతో కనిపించడం అనుమానాలకు దారితీసింది. అనంతరం నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపింది. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# కే.కే కమిటీ సమావేశానికి తరలిన వరంగల్ ఉద్యమకారులు

### అసలైన ఉద్యమకారులకు అన్యాయం జరగొద్దు - చల్లా వెంకటేశ్వర్లు

**జై భీమ్ న్యూస్ పర్వతగిరి, జూలై 17**



హైదరాబాద్ లోని అమర జ్యోతి వద్ద శుక్రవారం జరుగుతున్న తెలంగాణ ఉద్యమకారుల కే.కే కమిటీ సమావేశానికి వరంగల్ జిల్లా నుండి ఉద్యమకారులు భారీగా తరలి వెళ్లారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు నేతృత్వంలో జిల్లా ఉపాధ్యక్షులు వడ్లకొండ రమేష్ గౌడ్ కవి గాయకులు వలబోజు రాం బ్రహ్మచారి మంద మోహన్ రావు పర్వతగిరి మండలం నుండి ఆకారపు రాములు తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా చల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కే.కే కమిటీని కాలయాపన చేయకుండా వెంటనే నివేదిక అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసలైన తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం జరగకుండా చూడాలని, వారికి తగిన గుర్తింపు, న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని త్యాగాలు చేసిన ప్రతి ఒక్కరినీ గుర్తించి, కే.కే కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# పురుగులతో కలిసి అన్నం తింటున్నాం సార్!

**కల్లెడ గ్రామస్థుల కన్నీళ్లు... సొసైటీ గోదాం ఖాళీ చేయించండి**
**ఎరువుల గోదాంలో మక్కలు అధికారులు కన్ను తెరిచేది ఎప్పుడు**
**గోదాంలో మక్కల వల్ల అనారోగ్యాల భయం... కలెక్టర్ స్పందించాలి**




**జై భీమ్ న్యూస్ పర్వతగిరి, జులై 17**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని సహకార సంఘం (సొసైటీ) గోదాంలో మక్కల బస్తాలను నిల్వ చేయడంతో తీవ్ర లక్కపురుగుల సమస్య నెలకొని, చుట్టుపక్కల నివసిస్తున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థుల కథనం ప్రకారం, ఈ గోదామును వాస్తవానికి ఎరువుల బస్తాల నిల్వ కోసం నిర్మించారు. గతంలో ఇదే గోదాంలో రైస్ మిల్లు నిర్వహించాలని ప్రయత్నించగా, కాలుష్యం, అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని స్థానికుల అభ్యంతరాలతో ఆ ప్రతిపాదన నిలిచిపోయింది. అయితే ఈ ఏడాది మార్చి నెల నుంచి గోదాంలో పెద్ద ఎత్తున మక్కల బస్తాలను నిల్వ చేస్తున్నారని తెలిపారు. మక్కల నిల్వలను సక్రమంగా నిర్వహించకపోవడంతో లక్కపురుగులు విపరీతంగా పెరిగి సమీపంలోని ఇళ్లలోకి చేరుతున్నాయని, వంటగదులు, ఆహార పదార్థాలు, అన్నంపైనే కాకుండా ప్రజల శరీరాలపై కూడా పడుతున్నాయని గ్రామస్థులు వాపోయారు. ఈ కారణంగా సుమారు 20 నుంచి 30 కుటుంబాలు ప్రశాంతంగా భోజనం చేయలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు సొసైటీ సీఈఓ సురేష్ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి గోదాంలో నిల్వ చేసిన మక్కలను తొలగించాలని, భవిష్యత్తులో ఆ గోదాంను కేవలం ఎరువుల బస్తాల నిల్వకే పరిమితం చేసి మక్కలు, వరి ధాన్యం వంటి నిల్వలు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ లేని ఎడల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

## వైద్య సేవలతో ప్రజల్లో విశ్వాసం పెంచాలి

**చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి**
**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**



**హన్మకొండ, 17 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పోచమ్మకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు రెవెన్యూ కాలనీ, పోచమ్మకుంట అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, రోగుల నమోదు ప్రక్రియ, ప్రాథమిక పరీక్షలు, మందుల నిల్వలు, కంప్యూటరైజ్డ్ రికార్డులను పరిశీలించారు. రోగుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. టీబీ బాధితులకు అందుతున్న ఉచిత మందులు, వైద్య సేవలు, నెలవారీ పర్యవేక్షణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. టీబీ బాధితులకు నిరంతర వైద్య సేవలు అందించడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం కాలనీలోని టీబీ బాధితుల ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకుని, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం పోచమ్మకుంట అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, భోజనం నాణ్యతను పరిశీలించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల మేరకు నాణ్యమైన పోషకాహారం అందించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత, చిన్నారుల హాజరు, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వవద్దని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. టి. మదన్ మోహన్ రావు, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హాస్టళ్లు, పీజీల్లో మహిళల భద్రతకు 'సేఫ్ స్టే'

**మహిళా హాస్టళ్లు, పీజీల నమోదు తప్పనిసరి**
**భద్రతా ప్రమాణాలు పాటించాలి: హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్**

**హైద్రాబాద్, 17 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

ఉద్యోగాలు, ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ నగరానికి వచ్చే మహిళలు, విద్యార్థినుల భద్రతకు మరింత భరోసా కల్పించేందుకు హైదరాబాద్ సిటీ పోలీసులు 'ప్రాజెక్ట్ సేఫ్ స్టే' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన 'సురక్ష నివాస్ 1.0' మార్గదర్శకాల బ్రోచర్‌ను బంజారాహిల్స్‌లోని టీజీఐసీసీసీ ఆడిటోరియంలో శుక్రవారం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి మహిళా హాస్టల్, పీజీ నిర్వాహకులు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. నిర్దేశిత ఫామ్-ఏను పూర్తి చేసి స్థానిక పోలీసులకు సమర్పించాలని సూచించారు. నగరంలోని 447 మహిళా హాస్టళ్లలో నిర్వహించిన పరిశీలనలో 97.5 శాతం హాస్టళ్లలో సీసీటీవీ కెమెరాలు ఉన్నప్పటికీ, 43 శాతం హాస్టళ్లకు మాత్రమే సరైన కాంపౌండ్ వాల్స్ ఉన్నాయని తెలిపారు. కేవలం 38.9 శాతం హాస్టళ్లలోనే అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. భద్రతా లోపాలను సరిదిద్ది మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించడమే కొత్త విధానం ప్రధాన ఉద్దేశమని సజ్జనర్ పేర్కొన్నారు. త్వరలో హాస్టళ్లలో మహిళల భద్రత కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ హాస్టల్ నిర్వాహకులు మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. భోజన సదుపాయం కల్పించే హాస్టళ్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. హాస్టళ్లకు వచ్చి వెళ్లే వారి వివరాలను నమోదు చేయడంతో పాటు సేవకులు, క్లీనర్లు, ఇతర సిబ్బందికి భద్రతా తనిఖీలు నిర్వహించాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ టి. వెంకన్న మాట్లాడుతూ అగ్ని



ప్రమాదాల సమయంలో బయటకు వెళ్లేందుకు భవనాలకు రెండో మెట్ల మార్గం ఉండాలని సూచించారు. ప్రతి అంతస్తులో అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు హోస్ రీల్ సిస్టమ్ అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ పి. మూర్తి మాట్లాడుతూ హాస్టళ్లలో పరిశుభ్రత, నాణ్యమైన ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఆహార భద్రతా నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. హెచ్‌సీఎస్సీ సెక్రటరీ జనరల్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ హాస్టళ్ల నిర్వహణను బాధ్యతాయుతమైన సేవగా భావించాలని, భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడం ద్వారా నిర్వాహకులపై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ పి. ఉదయ్ కుమార్, అదనపు సీపీ శ్రీనివాసులు, తఫ్సీర్ ఇక్బాల్, పలువురు డీసీపీలు, పోలీస్, అగ్నిమాపక, ఆహార భద్రతా శాఖల అధికారులు, హాస్టల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## తెలంగాణ వారసత్వాన్ని ప్రపంచానికి చాటేలా 'హెరిటేజ్ రన్'

**గుంజేడు ముసలమ్మ ఆలయం నుంచి ఏకశిలా పార్కు వరకు 70 కి.మీ. సాహస యాత్ర**




**హన్మకొండ, 17 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ సంస్కృతి, చారిత్రక వారసత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు యువతలో ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచే లక్ష్యంతో 'తెలంగాణ హెరిటేజ్ రన్' నిర్వహించనున్నారు. ములుగు జిల్లాకు చెందిన గిరిజన యువకుడు, ఎన్ఐటీ కాలికట్ విద్యార్థి, ఎండ్యూరెన్స్ స్పోర్ట్స్ క్రీడాకారుడు నిఖిల్ కుమార్ ఈ సాహస యాత్ర చేపట్టనున్నారు. జూలై 19న అర్ధరాత్రి 12 గంటలకు గుంజేడు ముసలమ్మ ఆలయం వద్ద ప్రారంభమయ్యే ఈ 70 కిలోమీటర్ల హెరిటేజ్ రన్ ఉదయం 8 గంటలకు హనుమకొండలోని ఏకశిలా పార్కు వద్ద ముగియనుంది. ఈ పరుగు గుంజేడు ముసలమ్మ ఆలయం, పాకాల సరస్సు, కొమ్మల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, వరంగల్ కోట, భద్రకాళి ఆలయం, వెయ్యి స్తంభాల ఆలయం వంటి ప్రముఖ చారిత్రక, ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాల మీదుగా సాగనుంది. గతంలో అనేక మారథాన్‌లు, అల్ట్రా మారథాన్‌లతో పాటు ఒలింపిక్ దూరం ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన నిఖిల్ కుమార్, ఈ హెరిటేజ్ రన్ ద్వారా తెలంగాణ పర్యాటక వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటాలని సంకల్పించారు. అదే సమయంలో యువతలో ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలిపై చైతన్యం కల్పించడమే లక్ష్యంగా ఈ సాహస యాత్ర చేపడుతున్నారు. తెలంగాణ పర్యాటక శాఖ ఉన్నతాధికారుల సూచనల మేరకు సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వినూత్న హెరిటేజ్ రన్‌కు ప్రజలు, క్రీడాభిమానులు, పర్యాటక ప్రేమికులు సహకరించాలని కోరారు.

## వరంగల్ పోలీస్ కమిషనర్‌తో ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి భేటీ



**హనుమకొండ, 17 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్‌ను కమిషనరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్‌కు పూల మొక్కను అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం, ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవల అందుబాటు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన పాలన అందించడంలో ప్రజాప్రతినిధులు, పోలీసు యంత్రాంగం పరస్పర సమన్వయంతో పనిచేయడం ఎంతో అవసరమని వారు అభిప్రాయపడ్డారు. చట్టవ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించే చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించడం, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా అన్ని శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా చర్చించినట్లు సమాచారం. ఈ భేటీ సానుకూల వాతావరణంలో కొనసాగగా, జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం, భద్రతకు సంబంధించిన పలు అంశాలపై ఇరు వర్గాలు అభిప్రాయాలు పంచుకున్నాయి.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలి

**ప్రజలకు తోడ్పాటు అందించడంలో ప్రభుత్వ పథకాలు దోహదపడగలవు.**
**ప్రభుత్వ పథకాలలో ప్రజల సహకారం ఉంటే సమాజం, తోటివారు అభివృద్ధి చెందుతారు.**
**కేయూ ఈసీ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి**

**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

పేద ప్రజలను గుర్తిస్తూ వాళ్ళందరికీ ప్రభుత్వ పథకాలు చేరవేయబడేలా తగు చర్యలు చేపట్టాలని కాకతీయ విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనిత రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో భీమారంలోని అంగన్వాడీ కేంద్రం సందర్శించి పిల్లల బాగోగులు అడిగి తెలుకొనడం జరిగింది, పిల్లల కోసం బొమ్మలు, బెల్లూన్స్ అందివ్వడం జరిగింది వాటిని చూచి పిల్లలు ఎంతో సంబర పడ్డారు, పిల్లలు అంగన్వాడీ కేంద్రంలో ఏమి నేర్చు కుంటున్నారో అడిగి తెలుసు కున్నారు ,పిల్లలతో సమయం గడిపారు, ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చిన్న పిల్లల అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేశారు, ప్రవేటు డే కేర్ సెంటర్ల కంటే ఎంతో చక్కగా ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని అన్నారు పిల్లలు సెంటర్ కి చక్కగా రావాలంటే బొమ్మలు ఎంతో ఆకర్షించి వారు వచ్చేలా చేస్తాయని అందుకే పిల్లలకు బొమ్మలు అందించానని అన్నారు, ప్రభుత్వ పథకాలకు ప్రజల సహకారం ఉంటే సమాజం, తోటివారు అభివృద్ధి చెందుతారని అందుకే ప్రతి ఒక్కరూ తమకు తోచిన సాయం చేయాలని అన్నారు, ఈ కార్యక్రమం లో డాక్టర్ అనితా రెడ్డి, అంగన్వాడీ టీచర్, ఆయ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు





# కాకతీయ యూనివర్సిటీని రాజకీయ వేదికగా మార్చొద్దు





**అభివృద్ధికి సహకరించండి**
**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హనుమకొండ, 17 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీని రాజకీయాలకు వేదికగా మార్చకుండా, విద్యార్థుల భవిష్యత్తు కోసం అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థులను రెచ్చగొట్టి యూనివర్సిటీ అభివృద్ధిని అడ్డుకోవడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలో పర్యటించిన ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ, యూనివర్సిటీ సమస్యల పరిష్కారం కోసం గతంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పలుమార్లు సమీక్షలు నిర్వహించి సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా కూడా యూనివర్సిటీ అభివృద్ధి అంశాలను ప్రత్యేకంగా ప్రస్తావించి నిధులు, ప్రణాళికలపై చర్చించినట్లు చెప్పారు. గత పదేళ్లలో యూనివర్సిటీ పరిస్థితి ఎలా ఉందో, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎలాంటి మార్పులు ప్రారంభమయ్యాయో విద్యార్థులు, అధ్యాపకులు, అధికారులు నిష్పక్షపాతంగా విశ్లేషించాలని సూచించారు. గతంలో రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారాలు చేసినవారే ఇప్పుడు అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

### ఇంటిగ్రేటెడ్ స్కూల్‌పై ఎందుకు వ్యతిరేకత..?

ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటును కొందరు ఉద్దేశపూర్వకంగా వివాదాస్పదం చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. యూనివర్సిటీలో సబ్‌స్టేషన్, బ్యాంకు, పోలీస్ స్టేషన్ తదితర ప్రభుత్వ అవసరాల కోసం భూములు కేటాయించినప్పుడు అభ్యంతరం వ్యక్తం చేయని విద్యార్థి సంఘాలు, యూనివర్సిటీకే ఉపయోగపడే విద్యాసంస్థ ఏర్పాటుపై మాత్రమే వ్యతిరేకించడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని ప్రశ్నించారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) ఆమోదించిన అభివృద్ధి పనులను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించిన ఆయన, మెస్ అక్రమాలు, క్యాంటీన్ సమస్యలు వంటి విద్యార్థుల అసలు సమస్యలపై స్పందించని వారు ఇప్పుడు అభివృద్ధి అంశాలపై మాత్రమే ఉద్యమాలు చేయడం విచారకరమన్నారు.

### నిధులు, పరిపాలనపై విమర్శలు

యూనివర్సిటీకి రావాల్సిన నిధులు, అభివృద్ధి కార్యక్రమాలు పరిపాలనా నిర్లక్ష్యం వల్ల ఆలస్యమవుతున్నాయని ఎమ్మెల్యే ఆరోపించారు. బోధన, బోధనేతర సిబ్బంది రెగ్యులరైజేషన్ వంటి కీలక అంశాలు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని పేర్కొన్నారు. కొన్ని విద్యార్థి సంఘాలు బీఆర్ఎస్, బీజేపీ రాజకీయ అజెండాతో వ్యవహరిస్తూ విద్యార్థుల అసలు సమస్యలను పక్కన పెడుతున్నాయని విమర్శించారు. అన్ని సంఘాలతో చర్చించి సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నించినప్పటికీ కొందరు సహకరించడం లేదన్నారు.

### మామునూరు విమానాశ్రయంపై బీఆర్ఎస్‌కు నైతిక హక్కు లేదు

మామునూరు విమానాశ్రయ అంశంపై బీఆర్ఎస్ నేతల విమర్శలను ఎమ్మెల్యే ఖండించారు. పదేళ్ల పాలనలో అవసరమైన అనుమతులు, కార్యాచరణ పూర్తి చేయడంలో విఫలమైన వారు ఇప్పుడు విమానాశ్రయంపై మాట్లాడడం రాజకీయ అవకాశవాదమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి విమానాశ్రయ ప్రాజెక్టు పురోగతికి చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా నిలిచిపోయిన ప్రాజెక్టుకు ఇప్పుడు కొత్త ఊపు వచ్చిందన్నారు.

### యూనివర్సిటీ అభివృద్ధే లక్ష్యం

తాను తప్పు చేసి ఉంటే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవచ్చుని, అయితే మధ్యవర్తులు, బ్రోకర్లు, రాజకీయ స్వార్థం కోసం యూనివర్సిటీని నాశనం చేసే ప్రయత్నాలను మాత్రం సహించబోనని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ తరహాలో కాకతీయ యూనివర్సిటీకి కూడా సమర్థవంతమైన పర్యవేక్షణ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీని రాజకీయ వేదికగా కాకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే జ్ఞాన కేంద్రంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

### జాయింట్ డైరెక్టర్, హెచ్‌వోడీకి అభినందనలు

ఇటీవల కాకతీయ యూనివర్సిటీలో జాయింట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పుల్లా శ్రీనివాస్, అలాగే హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పెద్దమల్ల శ్రీనివాస్‌లను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి నాయకత్వంలో విశ్వవిద్యాలయం విద్యా, పరిపాలనా రంగాల్లో మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు.



# తెలంగాణ దేవాదాయ శాఖ చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచే ఘట్టం

**191 మంది మతపరమైన ఉద్యోగులకు నియామక ఉత్తర్వులు అందజేసిన మంత్రి కొండా సురేఖ**
**దేవాలయ సేవ ఉద్యోగం కాదు,భగవంతుని సేవ చేసే పవిత్ర బాధ్యత**
**మంత్రి కొండా సురేఖ**

**హైదరాబాద్, 17 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే చారిత్రాత్మక ఘట్టానికి శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఇంత పెద్ద ఎత్తున దేవాదాయ శాఖలో మతపరమైన ఉద్యోగాల భర్తీ చేపట్టడం ద్వారా ప్రభుత్వం మరో కీలక మైలురాయిని అధిగమించింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ దేవాలయాలకు ఎంపికైన 191 మంది మతపరమైన ఉద్యోగులకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్వయంగా నియామక ఉత్తర్వులు అందజేసి అభినందించారు. ఈ నియామకాలలో అర్చకులు, వేదపండితులు, పరిచారకులు, వాహన పూజ పురోహితులు, సహాయ వంటకారులు, డోలు, సన్నాయి, మృదంగం, శృతి, తాళం వాయిద్య కళాకారులు తదితర విభాగాలకు చెందిన అభ్యర్థులు చోటు దక్కించుకున్నారు. రాష్ట్రంలోని 47 ప్రధాన దేవాలయాల్లో వీరు సేవలందించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, దేవాలయం అనేది కేవలం పూజలు జరిగే స్థలం మాత్రమే కాదని, భారతీయ సంస్కృతి, వైదిక సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలు, ధర్మ పరిరక్షణకు కేంద్రబిందువుగా నిలిచే పవిత్ర క్షేత్రమని పేర్కొన్నారు. అలాంటి దేవాలయాల్లో సేవ చేసే అవకాశం దక్కడం ప్రతి ఒక్కరికీ లభించే అదృష్టం కాదని, అది భగవంతుని ప్రత్యేక అనుగ్రహమని అన్నారు. దేవాలయ ఉద్యోగాన్ని కేవలం ఉపాధిగా లేదా ప్రభుత్వ ఉద్యోగంగా భావించకుండా, భగవంతుని సేవ చేసే అత్యంత పవిత్రమైన బాధ్యతగా ప్రతి ఉద్యోగి స్వీకరించాలని మంత్రి సూచించారు. భక్తులను గౌరవంతో ఆదరించడం, వారికి ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించడం, ఆలయ సంప్రదాయాలను కాపాడటం ప్రతి ఉద్యోగి ధర్మంగా భావించాలని ఆమె పేర్కొన్నారు. "భక్తసేవే భగవత్సేవ" అనే మహోన్నత భావనతో విధులు నిర్వహించినప్పుడే దేవాలయాలపై భక్తుల విశ్వాసం మరింత బలపడుతుందని మంత్రి స్పష్టం చేశారు. అర్చకులు ఆగమ శాస్త్రాలకు అనుగుణంగా దేవతారాధన నిర్వహించాలి, వేదపండితులు వేదపారాయణాల ద్వారా ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాలి, పరిచారకులు నిత్యకైంకర్యాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి, వాయిద్య కళాకారులు తమ సంగీతంతో ఆలయ ఆధ్యాత్మిక శోభను పెంపొందించాలి, వంట సిబ్బంది పరిశుభ్రత, నిష్ఠతో నైవేద్యాలు, ప్రసాదాలను సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. దేవాలయాల్లో ఖాళీగా ఉన్న మతపరమైన పోస్టులను భర్తీ చేయడం ద్వారా నిత్యపూజలు, వేదపారాయణాలు, ఉత్సవాలు, ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలు మరింత క్రమబద్ధంగా నిర్వహించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. దేవాదాయ శాఖలో ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, 'అర్చకులు మరియు ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్ట్' ద్వారా ఉద్యోగులకు మరింత మెరుగైన సంక్షేమ ప్రయోజనాలు అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా అర్చకులు, ఇతర దేవాదాయ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపడుతుందని హామీ ఇచ్చారు. దేవాదాయ శాఖ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 191 మంది మతపరమైన ఉద్యోగుల నియామక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడం శాఖ అధికారుల సమిష్టి కృషి ఫలితమే అని మంత్రి కొనియాడారు. తన హయాంలో దేవాదాయ శాఖ చరిత్రలో నిలిచిపోయే ఇలాంటి కార్యక్రమం నిర్వహించే అవకాశం రావడం దైవానుగ్రహంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక పర్వదినాలు, బ్రహ్మోత్సవాలు, ఇతర ధార్మిక సందర్భాల్లో ఆధ్యాత్మిక, ధార్మిక, పురాణ ప్రవచనాల నిర్వహణకు త్వరలో ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తామని మంత్రి ప్రకటించారు. అలాగే దేవాలయాల్లో విధులు నిర్వహిస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులకు పనితీరు ఆధారంగా ప్రత్యేక పురస్కారాలు అందజేసే విధానాన్ని కూడా ప్రభుత్వం అమలు చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అన్ని ప్రధాన దేవాలయాల్లో వరుణయాగాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, యాగాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సరస్వతి నది పుష్కరాలను విజయవంతంగా నిర్వహించామని, రాబోయే రోజుల్లో గోదావరి, కృష్ణా నదుల పుష్కరాలను కూడా అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని మంత్రి తెలిపారు. అలాగే మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర ప్రాంగణాన్ని అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, దేవాలయాలు, పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మొదటి, రెండో శ్రేణి కార్యనిర్వహణ అధికారుల పదోన్నతులను పూర్తి చేశామని, త్వరలో మూడో శ్రేణి కార్యనిర్వహణ అధికారుల పదోన్నతులు కూడా చేపడతామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, శాఖ సంచాలకులు హనుమంతరావు, ధార్మిక సలహాదారు గోవింద హరి, దేవాలయ పరిపాలన శిక్షణ సంస్థ సంచాలకులు విజయ రాఘవాచార్యులు, ఇతర ఉన్నతాధికారులు, అర్చక సంఘాల ప్రతినిధులు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో మంత్రి కొండా సురేఖను దేవాదాయ శాఖ ఉద్యోగులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. నియామక ఉత్తర్వులు అందుకున్న పలువురు అభ్యర్థులు వేదికపైనే భావోద్వేగానికి గురయ్యారు. ఎన్నో సంవత్సరాల నిరీక్షణ అనంతరం భగవంతుని సన్నిధిలో సేవ చేసే అవకాశం లభించడం తమ జీవితంలో మరపురాని ఘట్టమని వారు ఆనందం వ్యక్తం చేశారు.



# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే రీ-సర్వే

**నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలి: కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**



**హన్మకొండ, 17 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవెన్యూ శాఖ అధికారులతో రీ-సర్వే పనులపై ఆమె సమీక్ష నిర్వహించారు. మొదటి దశలో ధర్మసాగర్ మండలం జానకిపురం, హసన్‌పర్తి మండలం ముచ్చర్ల గ్రామాల్లో చేపట్టిన రీ-సర్వేను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. రెండో దశలో ఎంపిక చేసిన 71 గ్రామాల్లోనూ పనులను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో ఎనిమిది జీఎన్ఎస్ఎస్ రోవర్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని, పరకాల మండలం రాజుపేట, ఇల్లంద మండలం పంథిని, భీమదేవరపల్లి, నడికూడ మండలం సర్వాపూర్, కాజీపేట మండలం అమ్మవారిపేట గ్రామాల్లో రీ-సర్వే పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. సర్వేకు ముందు గ్రామసభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ వివాదాలకు తావులేకుండా పారదర్శకంగా సర్వే చేపట్టాలన్నారు. అవసరమైతే సెలవు రోజుల్లోనూ పనులు కొనసాగించాలని, లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ తహసీల్దార్లు ప్రణాళికాబద్ధంగా పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ నూర్ సింగ్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, పరకాల ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్లు, సర్వేయర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జూలై 31లోపు రేషన్ కార్డుదారులందరూ ఈ-కేవైసీ పూర్తి చేయాలి

**లక్ష్యం చేరుకోని రేషన్ డీలర్లపై కఠిన చర్యలు: అదనపు కలెక్టర్ ఎన్. రవి**


**హన్మకొండ, 17 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

రేషన్ కార్డులో నమోదైన ప్రతి సభ్యుడు జూలై 31, 2026లోపు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని మండలాల ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన ఈ-కేవైసీ పురోగతిని సమీక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా జిల్లాలో 100 శాతం ఈ-కేవైసీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా ఈ-కేవైసీ పూర్తి చేసుకోని లబ్ధిదారులను డీలర్లు వ్యక్తిగతంగా సంప్రదించి ప్రక్రియను పూర్తి చేయించాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో బయటకు రాలేని వారి ఇళ్లకు వెళ్లి ప్రత్యేకంగా ఈ-కేవైసీ నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిరోజూ నిర్వహించిన ఈ-కేవైసీ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా లక్ష్యాన్ని చేరుకోని ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్లపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి సభ్యుడు సమీపంలోని ఫెయిర్ ప్రైస్ షాప్‌లో వేలిముద్ర ద్వారా జూలై 31లోపు ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు. ఈ ప్రక్రియలో సమస్యలు ఎదురైతే సంబంధిత మండల పౌర సరఫరాల అధికారిని లేదా రేషన్ డీలర్‌ను సంప్రదించాలని సూచించారు.

# ఓయూలో 'వన్ టైమ్ ఛాన్స్' పరీక్షలకు ఫీజుల స్వీకరణ ప్రారంభం

**హైదరాబాద్, 17 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) పరిధిలోని బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ కోర్సుల అన్ని సెమిస్టర్ల 'వన్ టైమ్ ఛాన్స్' పరీక్షలకు ఫీజుల స్వీకరణ ప్రారంభమైనట్లు పరీక్షల నియంత్రణ అధికారి (సి ఓ ఈ) ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. 2000--01 విద్యా సంవత్సరంలో చేరిన విద్యార్థుల నుంచి తదుపరి బ్యాచ్‌ల వరకు అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు ఆగస్టు 28 వరకు సాధారణ పరీక్షా ఫీజుతో దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.500 ఆలస్య రుసుముతో సెప్టెంబర్ 7 వరకు ఫీజు చెల్లించే అవకాశం కల్పించారు. అయితే, సాధారణ పరీక్షా ఫీజుతో పాటు ప్రతి పేపర్‌కు రూ.5,000 ప్రత్యేక అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ 'వన్ టైమ్ ఛాన్స్' పరీక్షలు సెప్టెంబర్/అక్టోబర్ నెలల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం ఉస్మానియా విశ్వవిద్యాలయం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.



# తల్లిదండ్రులు భారం కాదు.. మన జీవితం

**ప్రేమతో పెంచిన వారిని అవసరం వచ్చినప్పుడే గుర్తు చేసుకోవడం ఎంతవరకు సమంజసం?**
**వృద్ధాశ్రమాల పెరుగుదల వెనుక మారుతున్న కుటుంబ విలువలపై ఆందోళన**
**తల్లిదండ్రులను ఎలా చూస్తామో..**
**అదే పాఠాన్ని పిల్లలు నేర్చుకుంటారనే సందేశం**
**జీవితాంతం తోడుగా నిలిచిన వారికి వృద్ధాప్యంలో అండగా నిలవాల్సిన బాధ్యత**
**ప్రతి కుటుంబాన్ని ఆలోచింపజేసే ప్రత్యేక కథనం**

హైదరాబాద్, జైభీమ్ డెస్క్




ఒకప్పుడు తండ్రి తన చేతి గడియారాన్ని అమ్మి కొడుకుకు పుస్తకాలు కొన్నాడు. తల్లి తన ఆకలిని దాచుకుని బిడ్డ కడుపు నింపింది. తమ కలలను పక్కన పెట్టి పిల్లల భవిష్యత్తును నిర్మించారు. వారికి ఒకటే కోరిక.. "మా పిల్లలు బాగుండాలి." కానీ కాలం మారింది. పిల్లలు పెద్దయ్యారు.. ఉద్యోగాలు వచ్చాయి.. ఆస్తులు పెరిగాయి.. ఇళ్లు పెద్దవయ్యాయి. అయితే కొందరి మనసులు మాత్రం చిన్నవయ్యాయి. తమ జీవితానికి పునాది వేసిన తల్లిదండ్రులనే కొందరు భారం అనుకునే పరిస్థితి ఏర్పడింది. "మాకు టైమ్ లేదు.. మేము బిజీగా ఉన్నాం.. వృద్ధాశ్రమంలో ఉంటే బాగుంటుంది" అనే మాటలు నేడు ఎందరో తల్లిదండ్రుల హృదయాలను కలచివేస్తున్నాయి. ఒకప్పుడు పిల్లల అడుగుల కోసం ఎదురుచూసిన ఇంటి గుమ్మం, ఈరోజు వారికే పరాయిగా మారుతోంది. అయితే జీవితం ఎప్పుడూ ఒక గొప్ప గురువు. ఒక ఓటరు జాబితా సవరణ కావచ్చు, ఆధార్ ధ్రువీకరణ కావచ్చు, ప్రభుత్వ పథకం కావచ్చు.. ఏదో ఒక అవసరం కోసం మళ్లీ అదే తల్లిదండ్రులను వెతికే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇది కేవలం ఒక ప్రభుత్వ ప్రక్రియ కాదు.. సమాజం ముందు నిలిచిన ఒక ఆత్మపరిశీలన. తల్లిదండ్రులు అవసరం వచ్చినప్పుడే గుర్తుకొచ్చే వారు కాదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. మన మొదటి అడుగును పట్టుకున్న చేతిని, వారి చివరి అడుగులో మనం వదిలేయకూడదు. మన కన్నీళ్లు తుడిచిన చేతులు వృద్ధాప్యంలో వణికినప్పుడు వాటిని పట్టుకోవడం మన బాధ్యత. మన కోసం నిద్రలేని రాత్రులు గడిపిన వారు, జీవిత సంధ్యలో ఒంటరిగా కన్నీళ్లు పెట్టుకోవడం కంటే బాధాకరమైనది మరొకటి లేదు. ప్రతి కొడుకు, ప్రతి కూతురు ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి.. మనం ఈరోజు మన తల్లిదండ్రులను ఎలా చూస్తామో, రేపు మన పిల్లలు కూడా మనల్ని అలాగే చూస్తారు. పిల్లలు మన మాటలను కాదు, మన ప్రవర్తనను ఎక్కువగా అనుసరిస్తారు. తల్లిదండ్రులను వృద్ధాశ్రమానికి పంపడం కాదు, వారి వృద్ధాప్యాన్ని ప్రేమతో, ఆప్యాయతతో గడిపేలా చేయడమే నిజమైన సంస్కారం. వారు చనిపోయిన తర్వాత ఫోటోలకు పూలమాలలు వేయడం కంటే, వారు బతికున్నప్పుడే ఒక గ్లాసు నీళ్లు అందించడం గొప్పది. సమాధి వద్ద కన్నీళ్లు పెట్టుకోవడం కంటే, వారు జీవించి ఉన్నప్పుడు వారి పక్కన ఐదు నిమిషాలు కూర్చొని మాట్లాడడం అమూల్యమైనది. వృద్ధాశ్రమాల సంఖ్య పెరగడం సమాజ అభివృద్ధికి సంకేతం కాదు.. తల్లిదండ్రులు తమ పిల్లల మధ్య ప్రేమగా, గౌరవంగా జీవించడం నిజమైన నాగరికతకు నిదర్శనం. తల్లిదండ్రులు అవసరానికి గుర్తొచ్చే వారు కాదు.. జీవితాంతం గుండెల్లో నిలిచే దేవుళ్లు అనే భావన ప్రతి కుటుంబంలో నిలవాల్సిన అవసరం ఉంది.

# కేయూలో ఎన్‌సీసీ క్యాంప్ సందడి

**ఒత్తిడి నిర్వహణపై క్యాడెట్లకు ప్రత్యేక అవగాహన**

కేయూ క్యాంపస్, 17 జూలై 2026 ( జై భీమ్ న్యూస్ )






కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో 10 తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పది రోజుల కంబైన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ (సీఏటీసీ--4) ఐదో రోజు కార్యక్రమాలు శుక్రవారం ఉత్సాహంగా సాగాయి. క్యాంపు కమాండెంట్ కల్నల్ ఎస్.ఎస్. రాముదురై పర్యవేక్షణలో క్యాడెట్లకు సైనిక శిక్షణతో పాటు మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. శిబిరంలో భాగంగా క్యాడెట్లకు రన్నింగ్, ఫైరింగ్, ఆయుధాల వినియోగం, మ్యాప్ రీడింగ్ వంటి శిక్షణలు అందించారు. అలాగే భారత్--పాకిస్తాన్ యుద్ధాల చరిత్ర, సైనిక వ్యూహాలు వంటి అంశాలపై ప్రత్యేక తరగతులు నిర్వహించి దేశ రక్షణలో సైన్యం పాత్రను వివరించారు. తదనంతరం కాకతీయ విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. స్వర్ణలత "ఒత్తిడి నిర్వహణ -- తీసుకోవాల్సిన జాగ్రత్తలు" అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు. చదువు, ఉద్యోగం, వ్యక్తిగత జీవితం వంటి ప్రతి దశలో ఒత్తిడి సహజమని, అయితే దానిని అధిగమించేందుకు మానసిక దృఢత్వం, సానుకూల ఆలోచన, సమయపాలన, కుటుంబ సభ్యులు, స్నేహితులు, నిపుణుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. తాత్కాలిక సమస్యల కారణంగా జీవితంపై నిరాశ చెందకుండా, అవసరమైతే మానసిక ఆరోగ్య నిపుణుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ తగ్గిపోవడంతో భావోద్వేగ సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొంటూ, ప్రతి వ్యక్తి తన కుటుంబంతో పాటు సమాజం, దేశం పట్ల కూడా బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. సాయంత్రం నిర్వహించిన క్రీడా పోటీల్లో భగత్‌సింగ్ కంపెనీ--శివాజీ కంపెనీ, రాణి రుద్రమదేవి కంపెనీ--రాణా ప్రతాప్ కంపెనీల మధ్య జరిగిన వాలీబాల్ పోటీలు ఆసక్తికరంగా సాగాయి. విజేతలకు శిబిరం ముగింపు వేడుకలో బహుమతులు అందజేయనున్నట్లు కల్నల్ ఎస్.ఎస్. రాముదురై తెలిపారు. అలాగే శిబిరంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాల శిక్షణను ప్రారంభించారు. ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన 613 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఈ శిక్షణా శిబిరంలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే, కెప్టెన్ డాక్టర్ పి. సతీష్ కుమార్, కెప్టెన్ డాక్టర్ ఎం. సదానందం, లెఫ్టినెంట్ టి. గణేష్, లెఫ్టినెంట్ బి. జీవన్, సుబేదార్ మేజర్ జైరామ్ సింగ్, చీఫ్ ఆఫీసర్ రవీందర్, జూనియర్ కమిషన్డ్ అధికారులు, శిక్షణా సిబ్బంది, అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి





**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**
**జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్నతో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష**

హనుమకొండ, 17 జూలై 2026 (జై భీమ్ న్యూస్)

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) కార్యాలయంలో కమిషనర్ వెంకన్నతో కలిసి ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, ప్రజారోగ్య, శానిటేషన్ శాఖల అధికారులతో సమావేశమై డివిజన్ల వారీగా కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. వివిధ ప్రభుత్వ పథకాల కింద అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే, ఇంకా టెండర్ ప్రక్రియ పూర్తికాని పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని, ఇప్పటికే టెండర్లు పూర్తయిన పనులను ఎలాంటి జాప్యం లేకుండా ప్రారంభించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందించాలంటే అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పనులను వేగంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.

### హనుమకొండ బస్‌స్టేషన్‌కు కొత్త రూపు

హనుమకొండ చౌరస్తా బస్‌స్టేషన్ పునరుద్ధరణ పనులకు సంబంధించిన లివివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)లిను త్వరితగతిన సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నగర ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు.

### మల్టీ లెవల్ పార్కింగ్‌కు వేగం

హనుమకొండలో ప్రతిపాదిత మల్టీ లెవల్ పార్కింగ్ నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియను వేగవంతం చేసి, పనులు త్వరగా ప్రారంభించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను తగ్గించడంలో ఈ ప్రాజెక్టు కీలకంగా మారుతుందని ఆయన అన్నారు.

### ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

ఆర్ అండ్ బీ అతిథి గృహం సమీపంలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ వెజ్--నాన్‌వెజ్ మార్కెట్ పనులను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆధునిక సౌకర్యాలతో కూడిన మార్కెట్ ఏర్పాటుతో వ్యాపారులకు, వినియోగదారులకు మెరుగైన వసతులు కల్పించవచ్చని తెలిపారు.

### ఖాజీపేట దర్గా ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు

వచ్చే నెల నిర్వహించనున్న ఖాజీపేట దర్గా ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే పారిశు ద్ధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్, వీధి దీపాలు, పార్కింగ్, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అన్ని మౌలిక సదుపాయాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని సూచించారు.

### సమన్వయంతో పనిచేయాలని సూచన

అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం, పారదర్శకత, సమన్వయం ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జీడబ్ల్యూఎంసీ సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రాజారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, ప్రజారోగ్య, శానిటేషన్ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఐ-గ్రీన్ స్కిల్స్‌లో

## తెలంగాణకు మరో మైలురాయి

**దేశంలోనే తొలి గ్రీన్ స్కిల్స్ ఢ అప్లైడ్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు**
**మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యంతో ప్రపంచస్థాయి నైపుణ్య శిక్షణ**
**ఏఐ, ఈవీ, గ్రీన్ ఫార్మా, పునరుత్పాదక ఇంధన రంగాల్లో ప్రత్యేక కోర్సులు**
**పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ ట్రైనింగ్,**
**ఉద్యోగ అవకాశాలపై దృష్టి**
**భవిష్యత్ ఉద్యోగాలకు తెలంగాణ యువతను సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

హైదరాబాద్, జూలై 17 (జై భీమ్ న్యూస్) :




కృత్రిమ మేధస్సు (ఏఐ), గ్రీన్ టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ మరో కీలక మైలురాయిని చేరుకుంది. దేశంలోనే తొలి గ్రీన్ స్కిల్స్ ఢ అప్లైడ్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సును రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యంతో ఏర్పాటుకానున్న ఈ కేంద్రం ద్వారా యువతకు ప్రపంచస్థాయి సాంకేతిక నైపుణ్యాలు అందించి, భవిష్యత్ ఉద్యోగాలకు సిద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న గ్రీన్ ఫార్మా, కృత్రిమ మేధస్సు (ఏఐ), ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ), పునరుత్పాదక ఇంధన రంగాలు, బ్యాటరీ టెక్నాలజీ, డేటా అనలిటిక్స్, మెషిన్ లెర్నింగ్ వంటి అత్యాధునిక విభాగాల్లో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ కోర్సులు యువతలో ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించనున్నాయి. ఈ సెంటర్‌లో కేవలం సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, పరిశ్రమలతో అనుసంధానం, డిజిటల్ లెర్నింగ్, పరిశ్రమల నిపుణులతో శిక్షణ, అంతర్జాతీయ ప్రమాణాల ధ్రువపత్రాలు, కెరీర్ మార్గదర్శక కార్యక్రమాలు కూడా అందుబాటులోకి రానున్నాయి. దీంతో విద్య పూర్తిచేసిన యువత నేరుగా పరిశ్రమల్లో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన సామర్థ్యాన్ని పెంపొందించుకోగలుగుతారు. "నైపుణ్యం నుంచి ఉద్యోగం వరకు" అనే లక్ష్యంతో రూపొందిస్తున్న ఈ కేంద్రం ద్వారా ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న ఏఐ, గ్రీన్ ఎకానమీ రంగాల్లో తెలంగాణ యువత పోటీతత్వాన్ని పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. పరిశ్రమల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న ఈ కార్యక్రమం నైపుణ్యాభివృద్ధి రంగంలో తెలంగాణను మరోసారి దేశానికి ఆదర్శంగా నిలబెడుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

# డీఎంఈలో కాంట్రాక్ట్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల


హైదరాబాద్, 17 జూలై 2026 (జై భీమ్ న్యూస్)

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ), హైదరాబాద్ కాంట్రాక్ట్/హానరేరియం ప్రాతిపదికన పలు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. నోటిఫికేషన్ నెం. 01/2026ను ఈ నెల 13న విడుదల చేస్తూ, అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. మెడికల్, అనుబంధ ఆరోగ్య సేవలు, పరిపాలన, సపోర్ట్ స్టాఫ్ విభాగాల్లో మొత్తం పలు ఖాళీలను భర్తీ చేయనున్నారు.

**ఖాళీల వివరాలు..**

- మెడికల్ ఆఫీసర్ -- 144 పోస్టులు
- ఫార్మసిస్ట్ గ్రేడ్-×× -- 14 పోస్టులు
- ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-×× -- 48 పోస్టులు
- ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-× -- 12 పోస్టులు
- మెడికో సోషల్ వర్కర్ గ్రేడ్-×× -- 6 పోస్టులు
- జూనియర్ అసిస్టెంట్ -- 16 పోస్టులు

ఈ పోస్టులకు సంబంధించిన విద్యార్హతలు, వయోపరిమితి, దరఖాస్తు విధానం, ఎంపిక ప్రక్రియ, వేతన వివరాలు, ముఖ్యమైన తేదీలు తదితర పూర్తి సమాచారం అధికారిక నోటిఫికేషన్‌లో పొందుపరిచినట్లు డీఎంఈ వెల్లడించింది. ఉద్యోగాల కోసం ఆసక్తి కలిగిన అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్‌ను పూర్తిగా పరిశీలించి, నిర్దేశించిన గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.


OFFICE OF THE DIRECTOR OF MEDICAL EDUCATION: HYDERABAD

Rc. No. Spl/Plg/DME/2026 Dtd: 13/07/2026.

NOTIFICATION NO. – 01/2026.

(Recruitment for the posts of Medical (Medical Officer / Allied Health Services Administration & Support staff on Contract / Honorarium Basis)

Applications are invited from the eligible candidates for the posts of Medical Officer / Allied Health Services / Administration & Support staff on Contract on purely temporary basis for a period up to 31.03.2027 or till actual need ceases or till the regular posts are filled up whichever is earlier to work at TIMS, Sanathnagar under the administrative control of the Director of Medical Education, Telangana State, Hyderabad.

List of the Vacancies as per G.O. Ms .No. 49 Fin (HRM-I) Dept., Dt: 21/05/2026 & G.O. Rt. No. 985 Fin (HRM-VII) Dept., Dt: 14/05/2026.

| Sl. No. | Functional Category | Designation | No. of Posts |
|---|---|---|---|
| 1 | Medical | Medical Officer | 144 |
| Nursing & Allied Services | | | |
| 2 | Pharmacy | Pharmacist Gr. II | 14 |
| 3 | Lab Technician | Lab Technician Gr. II | 48 |
| 4 | | Lab Technician Gr. I | 12 |
| 5 | Medico Social Worker Gr. II | Medico Social Worker Gr. II | 6 |
| Administrative & Support Staff | | | |
| 48 | Administration Staff | Junior Assistant | 16 |

**The Eligibility Criteria which are mandatory for the posts are as follows:**

| Sl. No. | Posts | Qualification |
|---|---|---|
| 1 | Medical Officer | 1. MBBS or equivalent qualification<br>2. Must be registered with Telangana Medical Council* |
| 2 | Pharmacist Gr. II | Intermediate, D Pharmacy & B Pharmacy from recognized board / University with registration in Telangana Pharmacy Council |
| 3 | Lab Technician Gr. II | 1. Must possess DMLT or B. Sc (MLT) (or) Intermediate vocational – MLT recognized by any Government with one year apprenticeship in Govt. Hospitals<br>2. Must be registered in TGPMB. |

# కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలన


**విభాగాన్ని సందర్శించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**
**నూతన విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమల్ల శ్రీనివాసరావుకు ఘన సన్మానం**
**"భారతదేశంలో విధాన దృక్పథాల మార్పు" పుస్తకాన్ని ఎమ్మెల్యేకు బహూకరించిన ప్రొఫెసర్**

**కేయూ క్యాంపస్, 17 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల అభివృద్ధి విభాగాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల విభాగాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ పెదమల్ల శ్రీనివాసరావును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పెదమల్ల శ్రీనివాసరావు రచించిన "చేంజింగ్ పాలసీ పర్స్పెక్టివ్స్ ఇన్ ఇండియా" (భారతదేశంలో విధాన దృక్పథాల మార్పు) అనే గ్రంథాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి బహూకరించారు. పుస్తకంలోని అంశాలను ఎమ్మెల్యే ఆసక్తిగా పరిశీలించి రచయితను అభినందించారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఉన్నత విద్యా సంస్థలు సమాజాభివృద్ధికి మార్గదర్శకంగా నిలవాలన్నారు. ప్రభుత్వ పాలన, ప్రజా విధానాలపై పరిశోధనలు మరింత విస్తరించి సమాజానికి ఉపయోగపడే సూచనలు, అధ్యయనాలు వెలువడాలని ఆకాంక్షించారు. కాకతీయ విశ్వవిద్యాలయం విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేందుకు, ప్రభుత్వ పాలన విభాగం విద్యా, పరిశోధనా రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ పెదమల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో ప్రజా పాలన, విధాన రూపకల్పన, పరిపాలనా వ్యవస్థలపై అవగాహన పెంపొందించేందుకు విభాగం మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. విద్యా, పరిశోధన, సామాజిక సేవల సమన్వయంతో విభాగాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, ఓఎస్డీ ప్రొఫెసర్ బైరి వెంకట్రాం రెడ్డి, డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ బుర్రి ఉమాశంకర్, డాక్టర్ మోహన్, డాక్టర్ దేవేంద్ర చారి, డాక్టర్ మామిడి లింగయ్య, డాక్టర్ సంకినేని వెంకటయ్య, డాక్టర్ గడ్డం కృష్ణయ్య, డాక్టర్ సత్యనారాయణ, అలవాల కార్తీక్, మంద భాస్కర్, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు, అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగగా, విభాగం భవిష్యత్ అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, పరిశోధనలకు ప్రాధాన్యత, ప్రభుత్వ పాలన రంగంలో నూతన అధ్యయనాల అవసరంపై చర్చ జరిగింది.



# దేవాదాయ శాఖలో చారిత్రాత్మక నియామకాలు





**191 మంది మతపరమైన ఉద్యోగులకు నియామక ఉత్తర్వులు**
**దేవాలయ సేవ ఉపాధి కాదు.. భగవంతుని సేవ చేసే పవిత్ర బాధ్యత: మంత్రి కొండా సురేఖ**

**హైద్రాబాద్, 17 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ దేవాదాయ శాఖ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతూ రాష్ట్రవ్యాప్తంగా 47 దేవాలయాల్లో వివిధ మతపరమైన విభాగాలకు ఎంపికైన 191 మందికి ప్రభుత్వం నియామక ఉత్తర్వులు అందజేసింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పలువురు ఉద్యోగులకు స్వయంగా నియామక పత్రాలను అందజేశారు. అర్చకులు, వేదపండితులు, పరిచారకులు, వాహన పూజ పురోహితులు, అసిస్టెంట్ కుక్‌లతో పాటు డోలు, సన్నాయి, మృదంగం, శృతి, తాళం తదితర విభాగాలకు చెందిన వారికి నియామక ఉత్తర్వులు అందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఈ స్థాయిలో మతపరమైన ఉద్యోగుల నియామకం జరగడం ఇదే తొలిసారని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ దేవాలయాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, వైదిక విజ్ఞానం, ధర్మ పరిరక్షణకు కేంద్రాలుగా నిలుస్తున్నాయని అన్నారు. దేవాలయాల్లో పనిచేయడాన్ని కేవలం ఉద్యోగంగా లేదా ఉపాధిగా భావించకుండా భగవంతుని సేవ చేసే అరుదైన అవకాశంగా భావించాలని కొత్తగా నియమితులైన ఉద్యోగులకు సూచించారు. భక్తసేవే భగవత్సేవ అనే భావనతో నిబద్ధతతో పనిచేసి భక్తులకు నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. ఆలయాల్లో ఖాళీగా ఉన్న మతపరమైన పోస్టులను భర్తీ చేయడం ద్వారా నిత్య కైంకర్యాలు, వేదపారాయణాలు, ఉత్సవాలు, ధార్మిక కార్యక్రమాలను మరింత క్రమబద్ధంగా నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. అర్చకులు, వేదపండితులు, పరిచారకులు, వాయిద్య కళాకారులు, వంట సిబ్బంది తమ విధులను నిష్ఠతో నిర్వర్తిస్తే దేవాలయాల వైభవం, పవిత్రత మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధి, సిబ్బంది సంక్షేమం, ఆగమ సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. దేవాదాయ శాఖ అధికారుల సమిష్టి కృషితో 191 మంది ఉద్యోగుల నియామక ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసినట్లు వెల్లడించారు. కొత్తగా నియామకాలు పొందిన ఉద్యోగులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక సందర్భాల్లో ఆధ్యాత్మిక, ధార్మిక, పురాణ ప్రవచనాలు నిర్వహించేలా త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తామని మంత్రి ప్రకటించారు. దేవాలయాల్లోని అన్ని విభాగాల ఉద్యోగుల పనితీరును గుర్తించి ఉత్తమ సేవలు అందించే వారికి అవార్డులు అందించే కార్యక్రమాన్ని కూడా చేపడతామని తెలిపారు. అర్చకులు, ఇతర దేవాలయ ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్ట్ ద్వారా ఉద్యోగులకు అందించే ప్రయోజనాలను భారీగా పెంచుతున్నామని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గ్రేడ్-1, గ్రేడ్-2 ఈవోల పదోన్నతులు చేపట్టామని, త్వరలో గ్రేడ్-3 ఈవోల పదోన్నతుల ప్రక్రియను కూడా చేపడతామని వెల్లడించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో త్వరలో రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల్లో వరుణయాగాలు నిర్వహించనున్నట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించాలని సూచించారు. తమకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నియామకాలు లభించడంతో పలువురు ఉద్యోగులు భావోద్వేగానికి గురయ్యారు. దేవుడి సన్నిధిలో సేవ చేసే అవకాశం కల్పించినందుకు మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఉద్యోగులు మంత్రిని గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ హనుమంతరావు, ధార్మిక సలహాదారు గోవింద హరి, సీతా డైరెక్టర్ విజయ రాఘవాచార్యులు, ఆర్జేసీ రామకృష్ణారావు, డీసీ కృష్ణప్రసాద్, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్‌తో పాటు దేవాదాయ శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# గుంతలమయంగా నాగారం

**సుధన్‌పల్లి రహదారి**
**చిన్నపాటి వర్షానికే చెరువులను తలపిస్తున్న గుంతలు**
**ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు**
**తక్షణమే మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థుల డిమాండ్**

**హసన్‌పర్తి, 17 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని నాగారం నుంచి సుధన్‌పల్లి వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం ఉదయం కురిసిన స్వల్ప వర్షానికే రహదారిపై ఉన్న భారీ గుంతలు నీటితో నిండిపోయి చెరువులను తలపిస్తున్నాయి. నీటితో నిండిన గుంతల లోతు తెలియక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ఈ మార్గం మీదుగా ప్రతిరోజూ పరిసర గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు రాకపోకలు సాగిస్తుంటారు. రహదారి పూర్తిగా దెబ్బతినడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులతో పాటు అత్యవసర పనులపై వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికే రహదారి పరిస్థితి ఇలా ఉంటే, రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నాగారం--సుధన్‌పల్లి ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను తక్షణమే పూడ్చడంతో పాటు శాశ్వత మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షిత ప్రయాణం కల్పించాలని గ్రామస్థులు, వాహనదారులు కోరుతున్నారు.





## కేయూ లో డా. బి.ఆర్. అంబేద్కర్ స్టడీస్ సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**నూతన సంయుక్త సంచాలకుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్‌కు ఘన సన్మానం**




**కేయూ క్యాంపస్, 17 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టడీస్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల సంయుక్త సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పుల్లా శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను యువతకు చేరవేయడంలో అంబేద్కర్ స్టడీస్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం, విద్య ద్వారా సాధికారత వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు కేంద్రం మరింత చురుకుగా పనిచేయాలని ఆకాంక్షించారు. డాక్టర్ పుల్లా శ్రీనివాస్ నాయకత్వంలో అంబేద్కర్ స్టడీస్ సెంటర్ విద్యా, పరిశోధన, విస్తరణ కార్యక్రమాలను మరింత విస్తరించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కేంద్ర అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. నూతన సంయుక్త సంచాలకుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు, రాజ్యాంగ స్ఫూర్తి, సామాజిక న్యాయ భావజాలాన్ని విద్యార్థులు, పరిశోధకులకు చేరవేసే దిశగా మరిన్ని సదస్సులు, శిక్షణ కార్యక్రమాలు, పరిశోధనాత్మక కార్యాచరణ చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, సిబ్బంది ఎమ్మెల్యేకు స్వాగతం పలికి, నూతన సంయుక్త సంచాలకుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.

# ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**అసలైన ఉద్యమకారులను గుర్తించి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి**
**డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్**



**హన్మకొండ, 17 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి రూ.10 వేల కోట్ల నిధులు కేటాయించాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో డీబీఎఫ్ పాత్ర ఎనలేనిదని, కేసులతో సంబంధం లేకుండా ఉద్యమంలో పాల్గొన్న అసలైన ఉద్యమకారులను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. హైదరాబాద్‌లోని అమరధామంలో కే. కేశవరావు అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమకారులతో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సమావేశంలో డీబీఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్‌లకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన వారిని గుర్తించడంలో కేవలం పోలీసు కేసులనే ప్రామాణికంగా తీసుకోవద్దన్నారు. ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలను సైతం గుర్తించాలని కోరారు. ఉద్యమకారులకు విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించడంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చుంచు నరేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్ రావు, ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మోడీ పాలనతో సంక్షోభంలో దేశం

నల్లగొండ,జూలై17(జై భీమ్ న్యూస్): ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం పాలనలో దేశంలో సంక్షోభం ఏర్పడిందని అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని ఏచూరి గా÷-డ్గ÷న్ లో నిర్వహించిన అఖిల భారత కిసాన్ సభ 36వ మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో విజ్జు కృష్ణన్ మాట్లాడారు. 36వ అఖిల భారత కిసాన్ సభ మహాసభలు నవంబర్ 18 నుండి 24వ తేదీ వరకు నల్లగొండ పట్టణంలో నిర్వహించబోతున్నట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వంలో సంక్షోభం కారణంగా 5 లక్షల మందికి పైగా రైతులు, వలస కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ఆదివాసి రైతులు, మహిళా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అదే బీజేపీ 12 సంవత్సరాల పాలనలో 10 లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని విచారం వ్యక్తం చేశారు. 2020 కరోనా సమయంలో లాక్ డౌన్ పెట్టి మూడు నల్ల చట్టాలని తీసుకొచ్చారని తెలిపారు. ఢిల్లీలో సంవత్సరం పైగా జరిగిన రైతు ఉద్యమం ఫలితంగా ఈ చట్టాలను వెనక్కి తీసుకున్నారు. బీహార్ ఎన్నికల తర్వాత మళ్లీ ఈ నల్ల చట్టాలను దొడ్డి దారిన తీసుకొచ్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. ఈ కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు జూలై 29న ఢిల్లీలో సంయుక్త కిసాన్ సభ ట్రేడ్ యూనియన్లు వ్యవసాయ కార్మిక సంఘాలు కలిసి సదస్సు నిర్వహించనున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న అన్ని రాష్ట్రాల్లో కార్మిక కర్షక ఐక్యతతో పది లక్షల మందితో జైల్ బరో నిర్వహించనున్నామని పేర్కొన్నారు. కార్పొరేట్ వ్యవసాయానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలలో 736 మంది రైతులు చనిపోయారని తెలిపారు.

# భార్యా బిడ్డల కోసం రాజు చేసే సాహసం

**ది ఒడిస్సీ..మన పురాణ గాధలకు దగ్గరి కథ**




వైవిధ్యమైన కథలతో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించే దర్శకుల్లో క్రిస్టఫర్ నోలన్ ఒకరు. ఇప్పటివరకూ తీసిన సినిమాలకు భిన్నంగా గ్రీకు మైథాలజీని కథగా ఎంచుకుని రూపొందించిన తాజా చిత్రం 'ది ఒడిస్సీ'. తన తెలివితేటలతో ట్రాయ్ రాజ్యాన్ని ఓడిస్తాడు ఒడిస్సియస్ (మాట్ డామన్). దాదాపు పదేళ్లుగా సాగుతున్న ట్రోజన్ యుద్ధానికి ముగింపు పలుకుతాడు. అనంతరం సైన్యంతో కలిసి తన రాజ్యం ఇథాకాకు సముద్రమార్గం ద్వారా పయనమవుతాడు. అతడి రాక కోసం భార్య పెనెలోప్ (అన్నీ హాథవే), కొడుకు టెలిమాకస్ (టామ్ హాలెండ్) ఎదురు చూస్తుంటారు. ఒడిస్సియస్ ఎప్పటికీ రాడని, తనని వివాహం చేసుకోవాలని పెనెలోప్‌ను ఆంటినస్ (రాబర్ట్ పాటిన్సన్) ఒత్తిడి చేస్తూ ఉంటాడు. తన శక్తియుక్తులతో ఆమెను వశం చేసుకోవాలని ప్రయత్నిస్తూ ఉంటాడు. పదిరోజుల్లో ఇథికాకు చేరుకోవాల్సిన ఒడిస్సియస్‌కు సముద్ర ప్రయాణంలో ఎలాంటి ఆపదలు వచ్చాయి? ఈ క్రమంలో ఎవరెవరిని ఎదుర్కొన్నాడు? గ్రీకు దేవతలు అతనిపై ఎందుకు కోపం చూపించారు? భార్య, బిడ్డలను కలుసుకోవడానికి ఒడిస్సియస్‌కు పదేళ్లు ఎందుకు పట్టింది? చివరకు కలిశాడా? లేదా అన్నది కథ. ఇతిహాస, పురాణగాథలు ఎన్నో మన ప్రేక్షకులకు సుపరిచితం. గ్రీకు పురాణగాథ 'ది ఒడిస్సీ' కూడా అలాంటిదే. యుద్ధ విజయానంతరం భార్యా బిడ్డలను కలుసుకునేందుకు తన రాజ్యానికి పయనమైన ఒక రాజు చేసే సంక్లిష్ట ప్రయాణమే ఈ కథ. ఈ సినిమా చూస్తున్నప్పుడు చాలా సన్నివేశాలకు మూలం మన పురాణగాథల్లోనూ కనిపిస్తుంది. కథను ఆద్యంతం అత్యంత నాటకీయ కోణం నుంచి ఆవిష్కరించడంతో మనం కూడా ఒడిస్సియస్‌తో కలిసి ప్రయాణం చేసి, అతడి ప్రతి భావోద్వేగాన్ని అనుభవిస్తాం. రాజు లేని ఇథాకా రాజ్య పరిస్థితిని, రాణి కోసం రాబందుల్లా వేచి చూస్తున్న మనుషులను పరిచయం చేస్తూ కథను మొదలు పెట్టాడు దర్శకుడు. మరోవైపు వయసు పైబడిన ఒడిస్సియస్ ఒక ద్వీపంలో కలిప్సో (ఛార్లెజ్ థెరాన్)తో కలిసి ఉంటూ తన గతాన్ని గుర్తు చేసుకునేందుకు ప్రయత్నిస్తూ ఉంటాడు. ఇలా రెండు వేర్వేరు వృత్తాంతాలను తెరపై చూపిస్తూనే, ఇంకొకవైపు ప్రేక్షకులకు అత్యంత ఉత్కంఠ, ఆసక్తిని కలిగించేలా ఒడిస్సియస్ సముద్ర ప్రయాణాన్ని నోలన్ ఆవిష్కరించాడు. ఈ నేపథ్యంలో వచ్చే ప్రతి ఎపిసోడ్ దేనికదే ప్రత్యేకం. ట్రాయ్‌ను వశం చేసుకోవడానికి చెక్క గుర్రాన్ని చేయడం గానీ, ఆ తర్వాత ట్రాయ్‌పై జరిగే మెరుపుదాడులు అన్నీ వాస్తవానికి దగ్గరగా చూపించే ప్రయత్నం చేశారు. ఒకసారి ఒడిస్సియస్ సముద్రమార్గం పట్టిన తర్వాత వచ్చే ఒంటి కన్ను రాక్షసుడితో యుద్ధం, ఐరన్ షీల్డ్స్ ధరించిన భారీ మనుషుల దాడి నుంచి తప్పించుకునే ప్రయత్నం, సముద్ర సుడిగుండం నుంచి తప్పించుకుని తన మనుషులను బలిఇవ్వడం ఇలా ప్రతి ఎపిసోడ్ ఒక చందమామ కథలాగానే ఉంటుంది. ప్రథమార్ధమంతా ఈ సాహసాల చుట్టూ తిరిగితే, ద్వితీయార్ధంలో డ్రామా ఎక్కువ కనినిపిస్తుంది. ముఖ్యంగా ఇథికాను, పెనెలోప్‌ను దక్కించుకోవడానికి రాజ్యం చుట్టూ మూగిన మూకలను అంతం చేయడానికి ఒడిస్సియస్, అతడి కొడుకు టెలిమాకస్ చేసే ప్రయత్నాలతో సాగుతుంది. క్లైమాక్స్‌లో ఒడిస్సియస్ కత్తిపట్టడం, రాజ్యంపై వాలిన రాబందులను అంతం చేయడంతో కథకు అర్థవంతమైన ముగింపు ఇచ్చారు.

# డిఫరెంట్ కాన్సెప్ట్ కథ.. ఓ ...సుకుమారి

ఈ వారం ప్రేక్షకులకు వినోదం పంచడానికి వచ్చిన చిత్రం 'ఓ..! సుకుమారి'. కథాబలమున్న సినిమాలతో ప్రయాణం చేసే తిరువీర్ కథానాయకుడు కాగా.. ప్రముఖ కథానాయిక ఐశ్వర్య రాజేశ్ ఆయనతో జోడీ కట్టడం, ప్రచార చిత్రాలూ, సినిమాలోని కాన్సెప్ట్ ప్రేక్షకుల్ని ప్రముఖంగా ఆకర్షించిన అంశాలు. యాదగిరి అలియాస్ యాది (తిరువీర్) పెళ్లికి సిద్ధమవుతాడు. పక్క ఊరిలోని ఓ అమ్మాయిని చూడటానికి వెళ్లి దామిని (ఐశ్వర్య రాజేశ్)పై మనసు పడతాడు. ఆమెనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఆ ఊళ్లో కూడా ఎలాగైనా దామినికి పెళ్లి చేసి సాగనంపాలనేది గ్రామస్తుల ప్లాన్. దానికి కారణం ఆమెకొక విచిత్రమైన సమస్య ఉండటమే. ఆమెను ముట్టుకోగానే షాక్ కొడుతుంది. ఆ సమస్య వల్ల ఊళ్లో వాళ్లు చాలా రకాలుగా ఇబ్బందులు పడుతుంటారు. అందుకే యాది ఇష్టపడటమే ఆలస్యం... ఆ ఊరంతా కలిసి దామిని పెళ్లిని ఘనంగా చేసి సాగనంపుతుంది. అసలు చిక్కులు ఆ తర్వాతే మొదలవుతాయి. ముట్టుకుంటేనే షాక్ కొట్టే దామినితో యాదగిరి కాపురం ఎలా చేశాడు? అత్తారింట్లో దామిని ఎలా కలిసిపోయింది? ఆమెకున్న షాక్ సమస్యని తన భర్త ఊరి జనాలు ఎప్పుడు ఎలా తెలుసుకున్నారు?యాది పెళ్లి చేసుకోవాలనే నిర్ణయం వెనకున్న బలమైన ఆ కారణాలేమిటి?తదితర విషయాల్ని తెరపై చూడాల్సిందే. తిరువీర్ ఇటీవల నటించిన 'పాపం ప్రతాప్'లో కథానాయకుడి పాత్రకు సమస్య ఉంటుంది. అది కూడా భార్యాభర్తల మధ్య కాపురానికి సవాల్‌గా నిలిచిన సమస్యే. ఇందులోనేమో కథానాయికకి సమస్య. ఈ రెండూ కూడా గ్రామీణ నేపథ్యంతో సాగే కథలే. మరికొన్ని సారూప్యతలూ కనిపిస్తాయి. ముట్టుకోగానే షాక్ కొట్టే ఓ అమ్మాయి... అది తెలియక ఆమెని పెళ్లి చేసుకున్న ఓ అబ్బాయి... ఆ ఇద్దరి మధ్య కలిసి కాపురం ఎలా సాగించారన్నది ఆసక్తిని రేకెత్తించే విషయమే. నాయకానాయికలు, నిర్మాతలు వినగానే సినిమా చేయడానికి ఒప్పుకొనేలా ప్రేరేపించే కథాంశమే ఇది. కథానాయికకి ఉన్న సమస్య ప్రపంచంలోనే ఒకరిద్దరికి మాత్రమే ఉన్న అరుదైనదని చెప్పారు. అలాంటప్పుడు ఆ సమస్యతో అంతగా కనెక్ట్ కాలేము. పోనీ, అరుదైన సమస్య కదాని సీరియస్‌గా ఏమైనా దాని గురించి చర్చించారా? అంటే అదీ లేదు. షాక్ సమస్య ఎందుకు వచ్చిందో చెప్పారు కానీ, చివరిలో ఎందుకు రాదో చెప్పలేదు.

# సమంతకు సర్‌ప్రైజ్ సీమంతం

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంలో హ్యాపీ మూమెంట్స్‌ని ఎంజాయ్ చేస్తుంది. ఇటీవల సమంత తన భర్త, దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి ఓ సన్నిహిత కుటుంబ వివాహ వేడుకకు హాజరయ్యారు. పెళ్లి వేడుకకు వెళ్లిన ఈ జంటకు అక్కడ స్నేహితులు, కుటుంబ సభ్యులు కలిసి ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ప్లాన్ చేశారు. సమంత గర్భిణిగా ఉండటంతో ఎలాంటి హడావిడి లేకుండా అక్కడే చిన్నపాటి సీమంతం వేడుక నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో సమంతకు కొత్త దుస్తులు అందించి, స్వీట్లు తినిపించి ఆశీర్వదించారు. ఈ సర్‌ప్రైజ్‌ను అస్సలు ఊహించని సమంత ఒక్కసారిగా ఎమోషనల్ అయి స్నేహితుల ప్రేమాభిమానాలకు ఆనందం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. రాజ్ నిడిమోరు కూడా ఈ ప్రత్యేక క్షణాలను ఎంతో ఆస్వాదించినట్లు సమాచారం. ఈ వేడుకలో సమంత, రాజ్ నిడిమోరు ఒకే రంగు మెరూన్ సంప్రదాయ దుస్తుల్లో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రెగ్నెన్సీ గ్లోతో మెరిసిపోతున్న సమంత, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి గడిపిన ఆప్యాయ క్షణాలు సోషల్ మీడియాలో అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫొటోలు బయటకు రావడంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. సమంత జీవితంలో ఇది మరపురాని జ్ఞాపకంగా నిలిచిపోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# కియారాపై ట్రోల్స్...బ్రిటిష్ నటుడు బెనెడిక్ట్ ఆగ్రహం




గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో యశ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'టాక్సిక్ లోని 'తబాహి' వీడియో పాటపై ట్రోల్స్ వచ్చాయి. యశ్, కియారా మధ్య ఉన్న రొమాంటిక్ సన్నివేశాలపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. యశ్‌ను ప్రశంసిస్తూ.. కియారాను విమర్శించడంపై 'టాక్సిక్'లో నటిస్తోన్న బ్రిటిష్ నటుడు బెనెడిక్ట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. యశ్ అద్భుతంగా కనిపించాడంటూ కామెంట్ సెక్షన్‌లో ఎమోజీలతో నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ కియారా విషయానికి వస్తే, ఆమెను దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. 'పెళ్లి అయ్యాక కూడా ఇలాంటి సన్నివేశాల్లో నటించడం అవసరమా' అని మాట్లాడుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం?. యశ్‌కు కూడా పెళ్లయింది.. ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేవలం నటీమణులపైనే ఎందుకు ఇంత దారుణంగా ట్రోలింగ్ జరుగుతోంది? వాస్తవాన్ని గ్రహించండి. వారు నటీనటులు. స్క్రీన్‌పై పాత్రలను పండించడం, కథకు తగ్గట్టుగా నటించడమే వారి పని' అని అన్నారు.